
మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 85 | ఆదివారం 16 మార్చి 2025 | మంగళవారం 25 మార్చి 2025 | వెల : 2-00


## పేదరికంపై

# పీ4 అస్త్రం

- పేదలకు, సంపన్నులకు వారధిగా కార్యక్రమం రూపకల్పన
- అట్టడుగునున్న వారికి చేయూత ఇచ్చే వేదిక
- ఎన్నారైలు సహా ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొనవచ్చు
- రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలనే కార్యక్రమం లక్ష్యం
- దాతలకు 'మార్గదర్శి'గా, లబ్ధిదారులకు
- 'బంగారు కుటుంబం'గా నామకరణం
- మొదటి విడతలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి
- సమీక్షలో సీఎం.. ఉగాదికి అమరావతిలో ప్రారంభం



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు వినూత్నంగా పీ4 కార్య క్రమాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. పేదలకు సంపన్నులు సహాయం చేసేందుకు, తద్వారా పేదరికం లేని సమాజం నిర్మించేం దుకు వీలుగా ఆ కార్యక్రమం కింద ఓ వేదికను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వస్తోందని వెల్లడించారు. మొదటి విడతలో 20 లక్షల కుటుంబాలకు ఈ కార్య క్రమం ద్వారా లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. - మిగతా3లో



## పార్లమెంటులో అరకు కాఫీ

# స్టాల్స్ ప్రారంభం

- సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటుకు లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు
- సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు
- సోమవారం నుంచి ఈనెల 28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం
- ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం కాంటీన్‌లో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్ సభ స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ లో సోమవారం ఉదయం అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు అయ్యాయి. సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటుకు లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి ఈనెల - మిగతా3లో



## భారీగా పెరిగిన ఎంపీల జీతాలు

- గెజిట్ జారీ చేసిన కేంద్రం..
- ఎంపీల జీతాలతోపాటు అలవెన్సులు, ఫించన్లను సైతం సవరించింది.
- ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ
- పెరిగిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తిస్తాయి



## తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

- వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి
- 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి
- కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి
- అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి.
- అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు
- పంటనష్టం సంభవిస్తోంది
- వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం

## అపార నష్టం..

# ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకోవాలి

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.
- రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు
- రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- రైతులకు ఇన్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
- రైతులను ఆదుకుంటామని హామీ
- ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తాం



స్వర్ణసాగరం అనంతపురం

ఏపీలో రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇన్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. వైఎస్సార్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకున్నారు. రైతులను - మిగతా3లో



## విద్యా వ్యవస్థ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే

- ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చనీ
- కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని
- "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది
- ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్
- విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది.

## స్వర్ణాంధ్ర లక్ష్యంగా కార్యాచరణ

# నేడు, రేపు కలెక్టర్ల సదస్సు..

- అంతా డిజిటల్‌గానే
- ఈసారి కలెక్టర్ల ప్రజంటేషన్లకే ప్రాధాన్యం
- శాఖల సుదీర్ఘ ప్రజంటేషన్లకు స్వస్తి
- సచివాలయ ఐదో బ్లాక్‌లో నిర్వహణ
- పేపర్ నివేదికలుండవ్.. అంతా డిజిటల్‌గానే
- రెవెన్యూ కార్యదర్శి ప్రజంటేషన్ లేకుండా చేసిన సీఎంవో



స్వర్ణసాగరం, అమరావతి

స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా విజన్-2047 అమలు, దిశా దశపై చర్చించేందుకు మంగళ, బుధ వారాల్లో జిల్లా కలెక్ట ర్ల సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయ ఐదో బ్లాక్‌లోని సమావేశం మందిరంలో ఈ సమావేశాలు జరగనున్నాయి. ప్రభుత్వం వచ్చిన కొత్తలో తొలిసారిగా కలెక్టర్ల సమావేశాన్ని గతేడాది ఆగస్టులో ఒక్క రోజే నిర్వహించింది. రెండోదఫా డిసెంబరు లో సమావేశాలు జరిగాయి. అప్పటికి రాష్ట్రంలో పరిస్థితిపై ప్రభుత్వానికి ఓ స్పష్టత వచ్చింది. జగన్ ప్రభుత్వంలో జరి గిన అక్రమాలను నిగ్గుతేల్చడం, కొత్తగా ప్రజాసంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి చంద్ర బాబు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఇప్పుడు మూడో సమావేశాలకు సచివాలయం వేదిక కానుంది. విజన్-204 7 స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పీ4 అమలు, డిజిటల్ అడ్మిని స్ట్రేష న్, వాట్సాప్ గవర్నెన్స్, సంక్షేమ పథకాల అమలు, వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి వచ్చే కొత్త పథకాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇప్పటికే విజన్-2047 డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ప్రకటించింది. దానిపై కూలంకశంగా ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. - మిగతా3లో




## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో

# కీలక నిర్ణయం తీసుకున్న 'సుప్రీం!

- జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు వెలుగు చూశాయన్న వార్తలు దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించారు.
- ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది
- జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది
- ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే.

# అస్సాం అసెంబ్లీలో గందరగోళం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే తనపై దాడి చేసినట్లు డిప్యూటీ స్పీకర్ ఆరోపణ**



**గౌహతి:** అస్సాం అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే తనపై దాడి చేసినట్లు డిప్యూటీ స్పీకర్ ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యేతోపాటు ప్రతిపక్షం ఈ ఆరోపణలను ఖండించింది. సోమవారం అసెంబ్లీ సమావేశం ప్రారంభానికి ముందు హైడ్రామా జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. గత వారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను దూషించి, వారిపై భౌతిక దాడికి ప్రయత్నించిన బీజేపీ ఎమ్మెల్యే రూపజ్యోతి కుర్మీపై చర్యల కోసం అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. కాగా, అసెంబ్లీలోకి వెళ్తున్న తనను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారని, కాంగ్రెస్ ఎమ్మెల్యే నూరుల్ హుడా తనపై దాడి చేసినట్లు డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ ఆరోపించారు. తన చేతికి రక్తం కారడాన్ని గమనించి అసెంబ్లీలోని ఫార్మసీకి వెళ్లినట్లు తెలిపారు. అక్కడ కట్టుకట్టించుకుని ఇంజెక్షన్ చేయించుకున్నానని, నొప్పికి మాత్రలు తీసుకున్నట్లు చెప్పారు. మరోవైపు డిప్యూటీ స్పీకర్ నుమల్ మోమిన్ ఆరోపణలను కాంగ్రెస్ ఎమ్మెల్యే నూరుల్ హుడా ఖండించారు. నిరసనలో భాగంగా అసెంబ్లీకి వెళ్లే దారిని మాత్రమే తమ ఎమ్మెల్యేలు బ్లాక్ చేసినట్లు చెప్పారు. డిప్యూటీ స్పీకర్‌ను తాను కొట్టలేదని అన్నారు. కాగా, సీఎం హిమంత బిస్వా శర్మ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. సభ వెలుపల జరిగినందున విచారణ కోసం పోలీసులకు ఫిర్యాదు చేయాలని స్పీకర్‌ను కోరారు. అయితే సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించాలని, ఈ సంఘటనపై దర్యాప్తు కోసం హౌస్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష నాయకుడు దేబాబ్రత సైకియా డిమాండ్ చేశారు. కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్, సీపీఎం ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు. అధికార బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మరోవైపు ఈ సంఘటన దురదృష్టకరమని స్పీకర్ అన్నారు. అసెంబ్లీ భవనంలో ఇలాంటివి అస్సలు జరుగకూడదని చెప్పారు. భవిష్యత్తులో అందరూ జాగ్రత్తగా ఉండాలని, తోటి ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వాలని సూచిస్తూ సభను వాయిదా వేశారు.

# ఏక్‌నాథ్ షిండేపై అనుచిత వ్యాఖ్యలు..
# కమెడియన్ కునాల్‌కు బిగ్ షాక్





ముంబై: మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేపై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించాయి. మరోవైపు.. శివసేన నేతల ఫిర్యాదు మేరకు పోలీసులు కమెడియన్ కమ్రాపై కేసు నమోదు చేశారు. క్రమాపై వ్యాఖ్యలను సీఎం ఫడ్నవీస్, మరో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తప్పుబట్టారు. ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ..'కునాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఏకానాథ్ షిండేపై చేసిన వ్యాఖ్యలకు గాను కునాల్ కమ్రా క్షమాపణలు చెప్పాల్సిందే. నేను కామెడీకి వ్యతిరేకంగా కాదు.. కానీ, కామెడీ పేరుతో ఒకరిని అగౌరవ పరచడం సరికాదు. డిప్యూటీ సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడాల్సింది కాదు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛను ఇస్తుంది. అలా అని మీరు ఇతరుల స్వేచ్ఛను భంగపరచకూడదు. దానికి పరిమితులు ఉన్నాయి. అలా మాట్లాడి మీ తప్పును మీరు సమర్థించుకోలేరు' అంటూ కామెంట్స్ చేశారు. మరోవైపు.. డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మాట్లాడుతూ..'రాజ్యాంగ నియమాలకు వ్యతిరేకంగా ఎవరూ ప్రవర్తించకూడదు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు కట్టుబడి మాట్లాడాలి. చట్టం పరిధి దాటి వ్యవహరించకూడదు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేను ఉద్దేశిస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఖార్ ప్రాంతంలోని ది యూనికాంటినెంటల్ హోటల్‌లోని హాబిటాట్ కామెడీ క్లబ్‌లో కునాల్ కమ్రా (%ఖబఋశ్రీ ఋఎత్థు%) షో జరిగింది. ఇందులో కుమ్రా.. డిప్యూటీ సీఎంను ఉద్దేశిస్తూ ఓ జోక్ వేశారు. 'శివసేన నుంచి శివసేన బయటికి వచ్చింది. ఎన్సీపీ నుంచి ఎన్సీపీ విడిపోయింది. అంతా గందరగోళంగా ఉందన్నారు. ఏక్‌నాథ్ షిండేను ద్రోహిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటను రాజకీయాలకు అనుగుణంగా మార్చి అవమానకర రీతిలో పాడారు. దీంతో, కమెడియన్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తంచేసిన శివసేన కార్యకర్తలు.. ఆదివారం రాత్రి షో జరిగిన హోటల్‌పై దాడి చేశారు. హోటల్‌లోని ఫర్నీచర్స్ ధ్వంసం చేశారు. కమ్రా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ దాడికి పాల్పడ్డారు. కమెడియన్ వ్యాఖ్యలపై శివసేన కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కమ్రాపై కేసు నమోదు చేశారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో
# కీలక నిర్ణయం తీసుకున్న 'సుప్రీం..!




ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీగా నోట్ల కట్టలు వెలుగు చూశాయన్న వార్తలు దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందు జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలన్న సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించింది. ఆయన బదిలీని సాధారణ విధానం ప్రకారమే బదిలీ చేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయమూర్తి ఇంట్లో నోట్ల వివాదంతో బదిలీకి సంబంధం లేదని పేర్కొంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఢిల్లీ నివాసంలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. మంటలను అదుపు చేస్తున్న సమయంలో అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సగం కాలిపోయిన కరెన్సీ నోట్లను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఈ నెల 14న జరిగింది. ఢిల్లీలోని లుటియెన్స్ ప్రాంతంలోని జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగిన తర్వాత అగ్నిమాపక దళం.. పోలీసు సిబ్బంది నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు సీజేఐ సంజీవ్ కన్నా ముగ్గురు సభ్యులతో ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. అయితే, తనపై వచ్చిన ఆరోపణలను జస్టిస్ వర్మ తీవ్రంగా ఖండించారు. తాను గానీ, కుటుంబీకులు గానీ ఎవరూ స్టోర్ రూమ్‌లో నగదును దాచిపెట్టేలదన్నారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా అభివర్ణించారు. నగదు లావాదేవీలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని.. తాము సైతం యూపీఐ యాప్‌లను వాడుతామని.. కార్డులతోనూ లావాదేవీలు నిర్వహిస్తామన్నారు. ఉపయోగంలో లేని ఫర్నీచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచేందుకు మాత్రమే స్టోర్ రూమ్‌ని వాడుతామన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. ఆయన కుటుంబం తనకు మూడు తరాలుగా తెలుసునన్నారు.

## భారీగా పెరిగిన ఎంపీల జీతాలు..



పార్లమెంట్ సభ్యుల వేతనాలు పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నది. ఎంపీల జీతాలతోపాటు అలవెన్సులు, ఫించన్లను సైతం సవరించింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. పెరిగిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ ఒకటి నుంచి వర్తిస్తాయని కేంద్రం పేర్కొంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నెలవారీ వేతనం ప్రస్తుతం రూ.లక్ష ఉండగా.. పెంపుతో రూ.1.24 లక్షలకు చేరింది. రోజువారీ భత్యం రూ.2వేల నుంచి రూ.2,500కి పెరిగింది. మాజీ ఎంపీల పెన్షన్ నెలకు రూ.25వేల నుంచి రూ.31వేలకు చేరింది. ఐదేళ్ల సర్వీస్ తర్వాత ప్రతి సంవత్సరం అదనపు పింఛన్‌ను రూ.2వేల నుంచి రూ.2,500 పెంచినట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్ల పెంపును ప్రకటించడం విశేషం. ఇంతకు ముందు 2018 ఏప్రిల్‌లో సిట్టింగ్, మాజీ ఎంపీలకు చెల్లించే జీతం, అలవెన్సులను కేంద్రం సవరించింది. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఎంపీల మూల వేతనాన్ని నెలకు రూ.లక్షగా నిర్ణయించింది. 2018 సవరణ ప్రకారంగా, వేతనానికి అదనంగా ఎంపీలు కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించేందుకు నియోజకవర్గ భత్యంగా రూ.70వేలు పొందుతూ వస్తున్నారు. దాంతో పాటు నెలకు కార్యాలయ భత్యంగా రూ.60వేలు, పార్లమెంట్ సమావేశాల సమయంలో రోజువారీ భత్యంగా రూ.2వులు అందుకుంటున్నారు. తాజాగా అలవెన్సులు సైతం పెరగనున్నాయి. వీటితో పాటు ఎంపీలకు ఫోన్, ఇంటర్‌నెట్ కోసం వార్షిక భత్యం కేంద్రం చెల్లిస్తుంది. కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, వృత్తిపరమైన, వ్యక్తిగత ఉపయోగం కోసం ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం సైతం చేసేందుకు అవకాశం కల్పించింది. రోడ్డు మార్గం ద్వారా వెళితే అలవెన్స్ సైతం పొందొచ్చు. ఎంపీలు సంవత్సరానికి 50వేల యూనిట్ల ఉచిత విద్యుత్, నాలుగువేల కిలో లీటర్ల నీటిని పొందుతారు.

## యోగి సర్కారుకు ఎనిమిదేళ్లు..
## యూపీలో సంబరాలు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగి ఆదిత్యనాథ్ సర్కారు ఎనిమిదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలోనూ బీజేపీ నేతలు సంబరాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు 'ఉత్తరప్రదేశ్ శ్రేయస్సు – ఎనిమిది వసంతాల బీజేపీ ప్రభుత్వం' అనే నినాదంతో గ్రామాలలో సందడి చేస్తున్నారు. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహించనుంది. రాష్ట్రంలోని బూత్‌ల నుండి జిల్లా ప్రధాన కార్యాలయాల వరకు అన్నిచోట్లా ఉత్సవాలు జరగనున్నాయి. మార్చి 24 నుండి జిల్లా స్థాయిలో వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ పథకాలను, ఇందుకోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఇంటింటికి చేరవేయనున్నారు. అసెంబ్లీ స్థాయిలో అభివృద్ధి సదస్సులు కూడా నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న ప్రధాన ప్రాజెక్టుల గురించి అందరికీ వివరించేందుకు యువమోర్చా బైక్ ర్యాలీలు నిర్వహించనుంది. గత ఎనిమిదేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించి, అందరికీ తెలియజేయనున్నారు. ఏప్రిల్ 14న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబా సాహెబ్ విగ్రహానికి బీజేపీ నేతలు పూలమాలలు వేయనున్నారు.

## విద్యా వ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్
## అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే




**న్యూఢిల్లీ:** విద్యావ్యవస్థ పూర్తిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధీనంలోకి వెళ్లిపోతే దేశం నాశనమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా పార్టీల సిద్ధాంతాలు, విధానాల విషయంలో 'ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ, కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని చెప్పారు. నిరుద్యోగ సమస్య, జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారంనాడు నిరసన తెలిపాయి. రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది. ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది. ఎవరికీ ఉపాధి అవకాశాలు రావు" అని అన్నారు. ఇండియన్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లపై ఆర్‌ఎస్‌ఎస్ అధిపత్యం చెలాయిస్తోందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర యూనివర్సిటీల వీసీలను కూడా ఆర్‌ఎస్‌ఎస్ సిఫారసుతోనే నియమిస్తారని, దీనిని మనం ఆపాలని, ఈ విషయాలన్నీ విద్యార్థుల మందుకు విద్యార్థి సంఘాలు తీసుకువెళ్లాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత వారం పార్లమెంటులో మహాకుంభ్ ప్రస్తావన చేశారని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి కూడా ఆయన మాట్లాడి ఉంటే బాగుండేదని రాహుల్ అన్నారు. విద్యా వ్యవస్థపై కూడా ఒక్క ముక్క మాట్లాడలేదని అన్నారు. దేశంలోని వనరులన్నింటినీ అదానీ, అంబానీలకు, సంస్థలన్నింటినీ ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగించడమే వారి మోడల్ అని విమర్శించారు. గత నెలలో యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులరేషన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో డీఎంకే నిర్వహించిన నిరసన కార్యక్రమంలోనూ రాహుల్ పాల్గొన్నారు. యూనివర్సిటీలు, కాలేజీల్లో టీచర్లు, సిబ్బంది నియామకాలకు సంబంధించిన యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ కేవలం ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాషను బలవతంగా రుద్దాలనే ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంగా ఆయన పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-



3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# అపార నష్టం..

# ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం, వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలి. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ పర్యటన. అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోంది. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడింది. నెల కింద రూ.26వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ కొనడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది. మన వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశాం. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉంది. మా ప్రభుత్వంలో రూ.25కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోలేకపోతున్నారు. యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే. మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తాం. అధికారంలోకి వచ్చాక ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం' అని రైతులకు హామీ ఇచ్చారు.

**అకాల వర్షానికి భారీ నష్టం..**

శనివారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వైఎస్సార్, ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఉద్యాన పంటలకు అపార నష్టం వాటిల్లింది. 4 వేలకు పైగా ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న అరటి పంట నేలకొరిగింది. రెండు జిల్లాల్లోనూ వందలాది



మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. వైఎస్సార్ జిల్లా లింగాల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కురవడంతో 2,460 ఎకరాల్లో అరటి పంట కూలిపోయిందని, 827 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు ప్రాథమికంగా అంచనా వేశామని ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి చెప్పారు.

**అనంతపురం జిల్లాలో 1,400 ఎకరాల్లో అరటికి నష్టం**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి కురిసిన అకాల వర్షం అరటి, మొక్కజొన్న, బొప్పాయి పంటలను దెబ్బతీసింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలులకు పంటలు నేలవాలాయి. పుట్లూరు, యల్లనూరు, శింగనమల, పెద్దవడుగూరు, యాడికి మండలాల్లో సుమారు 1,400 ఎకరాల్లో అరటి పంట పూర్తిగా ధ్వంసమైందని ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు తెలిపారు. దీనివల్ల వందలాది మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా 47 మందికి చెందిన 87.5 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. తాతిరెడ్డిపల్లె, కోమన్నూతల, ఎగువపల్లె, వెలిదండ్ల, పెద్దకుడాల, కె.చెర్లోపల్లె, రామన్నూతనపల్లె, గుణకణపల్లె, లింగాల తదితర గ్రామాల్లో అరటి పంటలు నేలకూలాయి.

# పోసాని తర్వాత విడదల రజనీ?

**గుంటూరు :** మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కేది ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజనీతో పాటు అప్పటి గుంటూరు ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.



ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు.లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్ల మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు.కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మిబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు.జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

భయపడను...లొంగను

తనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని విడదల రజనీ అన్నారు.

# పేదరికంపై పీ4 అస్త్రం

-మొదటిపేజీ తరువాయి

2029 కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పీ4 కార్యక్రమాన్ని ఉగాది రోజున ప్రారంభిస్తున్న నేపథ్యంలో, సోమవారం సచివాలయంలో ఆ కార్యక్రమం నిర్మాణంపై సీఎం సమీక్ష నిర్వహించి ఆమోదం తెలిపారు. ఎన్నారైలు సహా పేదలకు మద్దతుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎవరిపైనా ఒత్తిడి చేయవద్దని అధికారులకు సూచించారు. దాతలను, లబ్ధిదారులను ఓ వేదికపైకి తీసుకురావడం వరకే ప్రభుత్వ పాత్ర పరిమితం అని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరఫున ఎవరికీ అదనంగా ఆర్థిక సాయం అందబోదని వెల్లడించారు.

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

లబ్ధిపొందే పేద కుటుంబాలను "బంగారు కుటుంబం"గా, సాయం చేసే సంపన్న కుటుంబాలను "మార్గదర్శి"గా పిలవాలని సీఎం సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో తప్పులు లేకుండా చూడాలని, తద్వారా సహాయం చేయడానికి ముందుకొచ్చేవారిలో స్ఫూర్తిని నింపాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా, పారదర్శకంగా గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిదారుల తుదిజాబితాను రూపొందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, పీ4 పథకానికి ఎలాంటి సంబంధం ఉండదని, సమాజంలో అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించడమే పీ4 ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంపై ప్రజలు గందరగోళానికి గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒక్కరైనా హాజరయ్యేలా చూడాలని, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరిగేంతవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సీఎం తెలిపారు.

## పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం కల్పించింది. ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం కాంటీన్‌లో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసింది. లోకసభ కాంటీన్‌లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అరకు స్టాల్ ప్రారంభించారు. రాజ్యసభ కాంటీన్‌లో వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ, బీజేపీ ఎంపీలు హాజరయ్యారు.

**ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ..**

పార్లమెంట్‌లో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్ సోమవారం ఏర్పాటు అయ్యాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. తూర్పు కనుమల నుండి భారత దేశ పార్లమెంట్ వరకు అరకు వ్యాలీ కాఫీ ప్రస్థానం దేశంలో ప్రతి ఒక్కరికీ తెలుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఏపీ రాష్ట్ర గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతుందని, వారి స్వహస్తాలతో పండించిన కాఫీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి నిలయమైన భారత పార్లమెంట్‌లో ఎంపీలు అందరినీ అమోఘమైన రుచితో మైమరపించబోతుందన్నారు. ఈ స్టాల్స్‌ను కేంద్ర మంత్రులు.. ప్రారంభం చేయడం సంతోషంగా సంతోషంగా ఉందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యా రాణి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,కమ్యునికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని, ఏపీ కూటమి ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర లక్ష్యంగా కార్యాచరణ

-మొదటిపేజీ తరువాయి

**ఇదీ అజెండా**

మంగళవారం ఉదయం 10గంటలకు సమావేశాన్ని సీసీఎల్ఏ జయలక్ష్మి ప్రారంభిస్తారు. ఆ తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఐదు నిమిషాలు ప్రసంగిస్తారు. అనంతరం రెవెన్యూ, ఆర్థికశాఖల మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్ మాట్లాడతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 40 నిమిషాలపాటు కలెక్టర్లను ఉద్దేశించి కీలక అంశాలపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత ఆర్థికాభివృద్ధిపై ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 30 నిమిషాల ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. అనంతరం వాట్సాప్ గవర్నెన్స్, ఆర్టీజీఎస్ అంశాలపై ఐటీశాఖ కార్యదర్శి ప్రజంటేషన్ ఉంటుంది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూమి, రీ సర్వే సమస్యలపై సీసీఎల్ఏ ప్రజంటేషన్లు ఇవ్వనున్నారు. మధ్యాహ్నం సెషన్‌లో వాతావరణ పరిస్థితులు, వేసవి సన్నద్ధత, తాగునీటి సమస్య, వేసవి కార్యాచరణ ప్రణాళికలపై ఆయా శాఖల అధికారులు చర్చించనున్నారు. తొలి రోజే శాంతిభద్రతలు, రెవెన్యూ, ఇతర కీలక అంశాలపై చర్చించాలని నిర్ణయించారు.

**కలెక్టర్లు చెప్పేది వినాలని..**

గతానికి భిన్నంగా ఈ సారి జిల్లా కలెక్టర్లు చెప్పేది వినాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల్లో ఆర్థికాభివృద్ధి, ప్రణాళికల అమలు, ఇతర ప్రత్యేక అంశాలపై కలెక్టర్లతో ప్రజంటేషన్లు ఇప్పించనున్నారు. తమకు జిల్లా పరిధిలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలి? కొత్తగా ప్రభుత్వం ఏ నిర్ణయాలు తీసుకోవాలి? తదితర అంశాలపై కలెక్టర్లు సగటున 8 పీపీటీ స్లైడ్స్‌తో 15 నిమిషాల పాటు ప్రజంటేషన్ ఇచ్చేలా కార్యక్రమం ఖరారు చేశారు.

**రెవెన్యూకు చోటేది?**

జిల్లా కలెక్టర్ల సమావేశం అంటే రెవెన్యూశాఖ పాత్రే కీలకం. ఆ శాఖ కార్యదర్శి, సీసీఎల్ఏలే కీలక పాత్రధారులు. గతంలో ప్రతి సమావేశంలోనూ రెవెన్యూ కార్యదర్శి ప్రజంటేషన్ విధిగా ఉండేది. అయితే, ఈ సమావేశంలో ఫార్మాట్‌నే మార్చేశారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజంటేషన్ లేకుండా సీఎంవో అధికారులు అజెండాను రూపొందించారు. ఇది ఐఏఎస్‌ల్లో కొత్త చర్చను లేవనెత్తింది. దీని వెనక కారణాలు ఏమిటన్న చర్చలు సాగుతున్నాయి.

## దివ్యాంగ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌లో పింఛన్ జమ

**అమరావతి :** ఇంటికి దూరంగా ఉంటూ వివిధ ప్రాంతాల్లో వసతి గృహాలు, కళాశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఇక నుంచి పింఛన్ వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మంత్రి అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ, విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం ధృవపత్రాల జారీ, ప్రధాన మంత్రి దివ్యాస కేంద్రాల (పిఎమ్‌డికెలు) స్థాపన తదితర వాటిపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో 5 ప్రధానమంత్రి దివ్యాస కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వీటిని విజయవాడ, విశాఖ, ఒంగోలు, తిరుపతి, కర్నూలులో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

కేంద్ర సహకారంతో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు.

## కొరకురాని కొయ్యిగా కొలికపూడి

**విజయవాడ :** నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే వంద ఆరోపణలు ఆయన ఎదుర్కొన్నారు. అది కూడా ప్రత్యర్థుల నుంచి కాదు. సొంత పార్టీ నేతలు, కూటమి పార్టీల నాయకుల నుంచి ఆయన ఆరోపణలు ఎదుర్కొనడం టీడీపీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు మార్లు పంచాయతీ కొలికిపూడి వివాదాలపై చేయడం, క్రమశిక్షణ కమిటీ ముందు హాజరు కావడం వంటివి జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు హెచ్చరించినా కొలికపూడి శ్రీనివాసరావు వైఖరిలో మార్పు రావడం లేదు. వరస వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు తానే నియోజకవర్గంలో

# కనుమరుగవుతున్నపెద్ద వంక "నీకు సెలవింక"

**వి.కోట స్వర్ణ సాగరం మార్చి 24:-**

చిత్తూరు జిల్లావి.కోట మండల కీలపల్లి చెరువుకు నీటిని అందించే ప్రధాన కాలువ పేరు పెద్ద వంక.పేరులోనే పెద్ద వంక అని పిలువ బడుతుంది. అనాదిగా శతాబ్దాల క్రితం అలనాటి మహా రాజులు, నిర్మించిన చెరువులకు నీరు మళ్లించి బీడు భూముల్లో బీజాలు మొలిపించే మహా జల యజ్ఞం చేసిన ఎందరో రాజుల శ్రమ ఫలితం చెరువులు, మరువలు, వాగులు, వంకలు,, ప్రకృతి వనరులు,ప్రజలందరి ఉమ్మడి వనరులు ఈ రోజు స్వార్థ రక్కసి కోరల్లో చిక్కి కకా వికలమై పోతున్నాయి. ఈ కోవకు చెందినదే వి కోట మండలం పట్రపల్లి కొత్తూరు వద్ద వున్న పురాతన ప్రధాన కాలువ పెద్ద వంక. ఈ ప్రధాన కాలువ కర్ణాటక రాష్ట్రంలో తాయిలూరు ప్రాంతం నుండి ప్రవహించి మధ్యలో ఎన్నో చెరువులకు నీరందించి చిత్తూరు జిల్లాలో వికోట మండలంలో ప్రవేశించి పై పల్లి, కొత్తూరు, పట్రపల్లి, వికోట చెరువులను నీటితో నింపి జల వనరులను సమృద్ధి గావించే ప్రధాన కాలువ పెద్ద వంక.. వి కోట మండలం గుండా చేపడుతున్న ఎక్స్‌ప్రెస్ హై వే నిర్మాణం వలన సంబంధిత గుత్తే దారులు పెద్దవంకను పూడ్చి వేస్తున్నారు.. ఈ కారణంగా చెరువులకు నీరం దక చెరువులు ఎండి ఎడారిగా మారే ప్రమాదం వుంది. కాలువకు అడ్డ కట్ట వలన కట్ట వద్ద వాగు నీరు చేరి స్థానిక పంటపొలాలు నీటితో మునిగి అపార పంట నష్టం జరిగి రైతులు సర్వస్వం కోల్పోయే ప్రమాదం దాపురించింది... ప్రత్యంన్యాయ మార్గాలు చేపట్ట వలసిన అవసరంఎంతైనా వుంది... మండల అధికార పార్టీ నాయకులు తక్షణమే స్పందించి పెద్ద వంక పూడ్చి వేతను అడ్డుకొని నీటి ప్రవాహానికి ఆటంకం కలుగు కుండా చర్యలు తీసుకొనుటకు ఉన్నతాదికారుల దృష్టికి తీసుకు పోయి స్థానిక ప్రజలకు న్యాయం చేకూర్చాలని స్థానికులు ఉమ్మడి చిత్తూరు జిల్లాజడ్పీ చైర్మన్ నికోరుతున్నారు. ఆయన మాట్లాడుతూ చెరువులు నిండితేప్రజల బ్రతుకుతెరువులు,కల్పతరువులు చెరువులు నిండితే తొలగును కరువులు అని అన్నారు.



# నియోజకవర్గ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం






**టిడిపి బలపడాలంటే గ్రామస్థాయి నుండి పార్టీ కార్యకలాపాలు మరింత ప్రబలంగా కొనసాగాలి**

**కుటుంబ సాధికార సారధుల నియామకం ద్వారా ప్రతి కార్యకర్తలకజ స్పష్టమైన భాధ్యతలు కేటాయించబడతాయి**

**ఏప్రిల్ 15లోపు క్లస్టర్, యూనిట్, మండల బూత్, వార్డు కమిటీల నియామకం పూర్తి చేయాలి**

**గ్రామస్థాయిలో నాయకత్వాన్ని అభివృద్ధి చేయడమే పార్టీ భవిష్యత్తును మెరుగుపరిచే మార్గం**

**పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్**

**ఐరాల మార్చి 24 స్వర్ణసాగరం**

ఐరాల మండలం,తెలుగుదేశం పార్టీ (టిడిపి) సంస్థాగత ఎన్నికల ప్రణాళికలో భాగంగా కుటుంబ సాధికార సారధుల నియామకం ప్రక్రియ వేగవంతం చేయాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పూతలపట్టు నియోజకవర్గ మండల నాయకులను సూచించారు. సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూతలపట్టు నియోజకవర్గ యూనిట్ ఇంఛార్జ్, క్లస్టర్ ఇంఛార్జ్, బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ మరియు టిడిపి నాయకులతో జరిగిన సమావేశానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ముందుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను నాయకులకు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, గ్రామ స్థాయిలో మద్దతుదారులను సమీకరించేందుకు కమిటీల ఏర్పాటు గురించి కీలక సూచనలు చేశారు. ఏప్రిల్ 15లోపు కమిటీల ఏర్పాటుపార్టీ శ్రేణుల సమర్థతను పెంచేందుకు క్లస్టర్, యూనిట్, మండల కమిటీ, బూత్ కమిటీ, వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని నేతలు తీర్మానించారు. ఈ కమిటీలను ఏప్రిల్ 15వ తేదీలోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్‌లను నియమించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని మురళీమోహన్ సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం గ్రామ స్థాయిలోనే బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు నేతలకు తెలిపారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా, పార్టీ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ కమిటీల ద్వారా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నేతలు అందరూ క్రమశిక్షణతో, సమర్థవంతంగా పార్టీకి సేవలు అందించాలని మురళీమోహన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ముఖ్య నేతలు క్లస్టర్ బూత్ కమిటీలు మరియు మండల కమిటీలు నాయకులు పాల్గొన్నారు.

# కళా జాతర కార్యక్రమం



**కాణిపాకం మార్చి 24 స్వర్ణసాగరం**

కాణిపాకంలో కళా జాత కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లా లోని అన్ని గ్రామ పంచాయతీ లలో వివిధ రకాల ప్రభుత్వ పథకాల పై కళా బృందాల చే కార్యక్రమాలు.

సోమవారం నాడు కాణిపాకం నందు కళా జాత కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి కుసుమ కుమారి తెలిపారు. దీని ద్వారా ప్లాస్టిక్ నిషేధం, ఇంటింటి చెత్త సేకరణ, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, దోమల నివారణ, అంటూ వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మైపాడు లో పట్టపగలుఇంట్లో చోరీ పోలీసులకు ఫిర్యాదు చేసిన వైనం

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం మార్చి 25**



మండలంలోని మైపాడు గ్రామంలో సోమవారం ఉదయం పట్టపగలు 6:30 నుంచి 8 గంటల ప్రాంతంలో ఇంట్లో చోరీ జరిగి దాచుకున్న రూ లక్షకు పైగా సొమ్ము చోరీకి గురైనట్లు బాధితులు సంగం వెంకటేశ్వర్లుపోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు పైకం లెక్కేసి ఇంట్లో దాచినట్లు తెలిపారు .తాను ఇతర పనిపై బైటికి వెళ్లానని 9 గంటల సమయంలో ఇంటికి వచ్చి పైకం తీసుకునేందుకు చూడగా లేదని దీంతో ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఇంట్లో అందరూ ఉండగానే డబ్బు మాయం కావడంపై మైపాడు ప్రజలు మల్లగుల్లాలు పడుతున్నారు

# కనిగిరి మోడల్ స్కూల్ కి నర్సుని కేటాయించాలి.

**డిప్యూటీ డిఎంహెచ్ఓ కి అర్జీ అందజేస్తున్న ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 24**



కనిగిరి మోడల్ స్కూల్ కి బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన నర్స్ ను పూర్తిస్థాయిలో స్కూల్లో ఉండే విధంగా కేటాయించాలని కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ కనిగిరి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ని కోరారు.సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆమెను కనిగిరి ప్రభుత్వ వైద్యశాల నందు కలిసి అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నుండి 6 కిలోమీటర్ల దూరంలో మోడల్ స్కూల్ ఉన్నందున విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు ఎదురైతే రావడం అక్కడనుండి కష్టంగా ఉంది కనుక అంతేకాక అక్కడ కొండ ప్రాంతానికి ఆనుకుని స్కూలు ఉన్నందున విషపు పురుగులు వస్తూ ఉంటాయి కనుక అక్కడ బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన ఒక వ్యక్తిని కేటాయిస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ప్రాథమిక చికిత్స చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుందని వెంటనే దానిపైన చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు.ఈ క్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ సమస్యను డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## కనిగిరి నియోజకవర్గ పరిధిలో పలు భూ సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేసిన



**గుంటగాని పేతురు**

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 24**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన పలు భూ సమస్యలపై కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందించి మనది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అనుకూల ప్రభుత్వమని ఎలాంటి సమస్యనైనా మీరు ధైర్యంగా వచ్చి నన్ను కలిసి సమస్యను తెలియజేయాలని అన్ని సమస్యలను పరిష్కరించుటకు నేను నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చి ఉన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత అధ్యక్షులు గుంటగాని రాంప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురహరి శ్రీనివాసులు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ఆహ్వానం రోడ్డు...వెలగని వీధిలైట్లతో అవస్థలు పడుతున్నాం



**కనిగిరి, స్వర్ణసాగరం మార్చి 24**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీలో అభిరామ్ కళాశాల వెనుక ప్రాంతంలో సిపిఎం నాయకులు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు చైతన్య యాత్రను సోమవారం నిర్వహించారు.అద్వానపు రోడ్డుతో పాటు చిల్ల చెట్లు పెరిగి అవస్థల జీవనం సాగిస్తున్నామని ఆ ప్రాంత ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది.వీధిలైట్లు వెలగకపోవడంతో విషపురుగులు సంచారం వలన ఆందోళన చెందుతూ బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసికేశవరావు మాట్లాడుతూ అర్బన్ కాలనీలో అని చెప్పిన కరీంనగర్ అమ్మ కరిమే కదా కరీం ఇంటి దగ్గర నుంచి అహ్మద్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మించడంతోపాటు రోడ్లను కమ్మిన చిల్ల చెట్లను తొలగించాలని, వీధిలైట్లు సక్రమంగా వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆయన కోరారు. పాలకులు, అధికారులు మారుతున్న శివారు ప్రాంతాల అభివృద్ధి మాత్రం జరగడంలేదని పేదల బతుకులు మారటంలేదని మౌలిక వసతులకు నోచుకోవటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు చొరవ చూపి శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రసన్న, నరేంద్ర, యు పిచ్చయ్య, శ్రీను, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రి సర్వేపై అవగాహన సదస్సు



**అమరాపురం స్వర్ణ సాగరం మార్చి 24**

మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామము నందు సోమవారం గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత రీ సర్వే ప్రారంభంపై గ్రామసభ మరియు ర్యాలీని తహసీల్దార్ లక్ష్మీనరసింహం అధ్వర్యంలో నిర్వహించినారు.

ఈ కార్యక్రమం నందు సర్పంచ్ లోకేష్ డిప్యూటీ తహసిల్దార్ రాంభూపాల్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్, వి ఆర్ ఓ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు ,రైతులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత రీ సర్వే చేయడానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ రీ సర్వే ద్వారా రైతులకు తమ భూములకు సంబంధించిన సమస్యలతో పాటు రికార్డుల పరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం నందు రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ,కెలాగ్స్ వితరణ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పన



**స్వర్ణ సాగరం సత్యవేడు**

తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీసిటీ పరిసర ప్రారంత పాఠశాలలో పిల్లలకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యం అని గుర్తించిన శ్రీసిటీ ఫౌండేషన్, స్థానిక పరిశ్రమలు సహకారంతో పరిసర ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద పలు క్రీడా వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇటీవల శ్రీసిటీ పరిధిలోని మాదనపాలెం,ఇరుగుళం జడ్పి హైస్కూళ్లు, రామచంద్రపురం, గొల్లవారిపాలెం, వానెల్లూరు ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా క్రీడా వసతులను కెలాగ్స్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసింది. కార్పొరేట్ సామాజిక భాద్యత చర్యల్లో భాగంగా సుమారు 8 లక్షలు వెచ్చించి, చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, జారుడుబండ, తిరుగుడు బల్ల (మెర్రిగో), సీ-స వంటి ఇతర పలు ఆట వస్తువులను అమర్చారు. క్రీడా వసతుల ఏర్పాటు కావడం పట్ల ఆయా పాఠశాలల సిబ్బంది మరియు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకేబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



ఐరాల,మార్చి 24 స్వర్ణసాగరం

ఐరాల మండలం,చిత్తూరు మాజీ శాసనసభ్యులు సీకేబాబు పుట్టిన రోజు సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ఉదయం చిత్తూరులోని ఆయన నివాసంలో సీకేబాబు ని మర్యాద పూర్వకంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీకేబాబు నిండు ఆరోగ్యంతో , సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళు జీవించాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, సీనియర్ నాయకులు మోహన్ నాయుడు మరియు పూతలపట్టు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ..సంగీతంలో ప్రతిభ చూపుతున్న చిన్నారి ధృవకుమార్ రాజు



నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 25

బాల్యం నుంచి సంగీతంలో చొరవ చూపుతూ పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత యూకేజీ చదువుతున్న ద్రోవ కుమార్ రాజుకు వర్తిస్తుంది. గత మూడు సంవత్సరాల నుంచి ఎన్నో సంగీత కార్యక్రమాల్లో పాల్గొంటూ అధికారుల ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. నెల్లూరు టౌన్ హాల్లో నిర్వహించిన 60వ త్యాగరాయ ఉత్సవాల్లో తన కీర్తనలతో శ్రోతలను తన్మయత్వంలో ముంచాడు. మహిళా దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాల విద్యాలయం నిర్వహించిన కార్యక్రమా లో నారాయణ కళాశాల నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రశంసలు బహుమతులు అందుకున్నాడు. జిల్లా ఉన్నతాధికారులతో కూడా వివిధ కార్యక్రమాల్లో ప్రశంసలు బహుమతులు అందుకోవడం విశేషం. దేశభక్తి గీతాలు భగవద్గీత అన్నమయ్య కీర్తనలు త్యాగరాయ కీర్తనలు తేలికగా గానం చేయడం ధ్రువ కుమార్ ప్రత్యేకత

# పదవ తరగతి పబ్లిక్ పరీక్ష విద్యార్థులకుదాహార్తి తీర్చిన జనసేన



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 25

మండలంలోని చిన్న చెరుకూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు సోమవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అంకెంసందీప్ రాయల్ సహాయ సహకారాలతో పిల్లలకు సుగంధ వాటర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో చక్కగా వ్రాసి ఉన్నత మార్కులు సంపాదించాలని కోరారునియోజకవర్గంలో అన్ని పాఠశాలలో కూటమి ద్వారా చలివేంద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సురేష్ నాయుడు తెలిపారు ఈ కార్యక్రమాలలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు సందూరి శ్రీహరి మండల కార్యదర్శి పుట్టా రాకేష్ అంకెంనాగేశ్వరరావురావుల సాయి ఉల్లం పవన్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు

# "వరకవిపూడి లో చేసిన 'జాతీయ ఉపాధి హామీ' పనులవివరాలు లిఖితపూర్వకంగా ఇవ్వాలి



.ప్రజా విజ్ఞప్తుల సందర్భంగామండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఉప్పల వినతి

తోటపల్లి గూడూరుస్వర్ణ సాగరం మార్చి 25

తోటపల్లి గూడూరు మండల తహసిల్దార్ కార్యాలయంలోసోమవారం నిర్వహించినప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల సందర్భంగా మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ వరకవిపూడి గ్రామంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీద్వారా ఇప్పటివరకు చేసిన పనులు చెల్లించిన బిల్లులు పనిచేసిన వారి పూర్తి చిరునామాతో సహా పేర్లుసమగ్ర సమాచార చట్టం ద్వారా తెలియజేయాలని కోరారు అనంతపురం గ్రామంలో90 మంది జాబ్ కార్డుదారులు పనులకు పోకుండానే లబ్ధి పొందినట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు వాస్తవాలు ధ్రువపరుచుకునే క్రమంలో వరకవిపూడి జాతీయ ఉపాధి హామీ పనుల పూర్తి సమాచారం సకాలంలో అందజేయాలని తహసిల్దార్ కు సమర్పించిన వినతి పత్రంలోవిజ్ఞప్తి చేశారు

# గ్రామాలలో స్మశాన మౌలిక వసతులు కల్పించండి

## ఎమ్మెల్యే ఆదిమూలం

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్మశానాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందర రామిరెడ్డి,టిడిపి మాజీ మండలాధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,వరదయ్యపాలెం టిడిపి మండలాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి,వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఇప్పటికీ పలు స్మశానాల్లో సరైన వసతులు లేవన్నారు.కనీసం ప్రతి స్మశానాల్లో రోడ్లు, నీటి వసతి కల్పించడానికి బోర్లు వేయడంపై దృష్టి సారించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్కు సూచించారు. ప్రతి మండలానికి ఇరిగేషన్ పనులకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు.అలాగేబుచ్చినాయుడు

ండ్రిగ,వరదయ్యపాలెం, నాగలాపురం,పిచ్చాటూరు మండల కేంద్రాల్లో కొత్తగా బాలికల ఉన్నత పాఠశాలలను ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంజూరు చేయడం జరిగింది అన్నారు. దీంతోపాటు వరదయ్యపాలెం,రేపల్లెవాడ తదితర ప్రాంతాలలో తాగునీటి పథకాలకు గాను 24 కోట్ల రూపాయలు మంజూరు అయిందన్నారు.అలాగే బీసీ కార్పొరేషన్కి సంబంధించి అర్హులైన పేదలందరికీ బ్యాంక్ అధికారులతో మాట్లాడి రుణమా అందేలా చూడాలన్నారు.దీంతోపాటు అధిక శాతం మంది మహిళలు టైలరింగ్ శిక్షణ తీసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.శిక్షణ పూర్తయిన తర్వాత లబ్ధిదారులందరికీ ఉచితంగా కుట్టు మిషన్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన చెప్పారు. టిటిడి కళ్యాణ మండప నిర్మాణ విషయంలో ఇప్పటికే స్థలం అప్పగింత,పనులు సంబంధించిన టెండర్లు కూడా పూర్తి అయినందువల్ల దీనిపై అపోహలు వీడాలన్నారు.కళ్యాణ మండప నిర్మాణానికి అప్పగించిన స్థలంలో ఇంకా వారపు సొంత కొనసాగడాన్ని ఆయన తప్పు పట్టారు.ప్రత్యామ్నాయ స్థలాన్ని చూసుకుంటే అన్ని విధాల సహకరిస్తానన్నారు.ఎవరు ఏమనుకున్నా సత్యవేడులో టీటీడీ కళ్యాణ మండప నిర్మాణం ఆగే ప్రసక్తే లేదన్నారు.దీనిపై అవసరమైతే మరోసారి టిటిడి ఈవోను కలుస్తాను అన్నారు. వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ



ఆధ్వర్యంలో రైతులకు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ కొనసాగుతున్నట్టు చెప్పారు.రైతులందరూ తప్పనిసరిగా ఆయా సచివాలయాలకు వెళ్లి వ్యవసాయ అసిస్టెంట్ల వద్ద నమోదు చేసుకోవాలన్నారు.రాయితీ ధరలపై తైవాన్ స్పెయర్స్, ట్రాక్టర్స్ మడకలు,బ్లేడ్లు,రోటవేటర్ అందుబాటులో ఉందన్నారు. ఈ సమావేశానికి రెవిన్యూ డిటి త్యాగరాజ్,వ్యవసాయ శాఖ ఏవో మురళి,పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి,వెలుగు కోఆర్డినేటర్ శివకుమార్,హౌసింగ్ ఇంచార్జి ఏఈ భానుప్రకాష్,ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సభ్యుడు హేమభూషణం,టిడిపి నాయకులు మురళి( కోళ్ల చిన్న)శశిమోహన్ నాయుడు ,జడేరిబాబు,నారాయణ,రమణ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

## సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ధన్యవాదములు

స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని 10 మంది బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ మొత్తం రూ.12,56,638/- చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంజూరు చేయించడంతో పాటు వాటిని వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తూ శభాష్ అనిపించుకున్నారు.

నియోజకవర్గం లోని సత్యవేడు, నారాయణవనం, వరదయ్య పాలెం, బుచ్చినాయుడు కండ్రిగ, కేవిబి పురం మండలాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన 10 మంది లబ్దిదారుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. సత్యవేడు మండలం ఎం. చంద్ర.1,95,999/ డి.శివ 53,333/- ఎం.ఈశ్వరయ్య51,512 సి.నాగయ్య.1,97,819/- నారాయణవనం మండలం టీ.కే. దొరైరాజ్ 30,000/- ఏ.కే.మలర్ కోడి 1,55,138/- వరదయ్యపాలెం మండలం జి.మారెయ్య. 1,00,000/- బి.అరుణ 2,00,000/- బుచ్చినాయుడు కండ్రిగ మండలం పి.మురళినాయుడు-189523/- కేవిబి పురం మండలం ఎన్.గౌతమి 83,314/- మొత్తం 12,56,638/- ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నుండి చెక్కులు అందుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ తమ కష్టాలను గుర్తించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించడంతో పాటు మా చేతికి చెక్కును అందించిన



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన కోరిక మేరకు ఇంత మందికి ఇంత పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి ఆదుకున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకు లు మత్తు పదార్థాలు డ్రగ్స్ వాడకండి



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 24

యువకులు మత్తు పదార్థాలు డ్రగ్స్ సేవించ కూడదని బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు బంగారుపాళ్యం మండల కేంద్రంలో సోమవారం బంగారుపాళ్యం మండల అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో యువతకు డ్రగ్స్ వలన కలిగే అనర్తాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ, మండలంలోని డ్రగ్స్, గంజాయి పదార్థాలు ఎవరైనా విక్రయించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా గ్రామాల్లో మత్తు పదార్థాలకు అలవాటు ఉంటే (లేదా) అమ్ముతుంటే తమకు తెలియజేయాలని ప్రజలకు సూచనలు చేశారు అలాగే ఆవులు కొటంలో కట్టేసి ఇండ్లలో ఉంటే దొంగిలించకపోతే పట్టుకోవడం మళ్ళీ కష్టమని ఎందుకంటే కోతకు కూడా ఇచ్చేయవచ్చని రైతులు జాగ్రత్తగా ఉండాలని, ముఖ పరిచయం లేని వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతుంటే తమకు సమాచారం అందించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని,రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనముల ను నడపాలని తెలిపారు.ఎక్కడయినా మత్తు పదార్థాలను వాడుతుంటే మాకు సమాచారం ఇవ్వాలని బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ కు ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చునని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఫోన్: 944-079-6736: నెంబర్ ను సంప్రదించాలని కోరారు

# తల్లి తండ్రి జ్ఞాపకార్ధంగా చలివేంద్రం

స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 24



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో సోమవారం దివంగత రమనబోయిన వెంకన్న, ప్రమీల, జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రమనబోయిన రాజు, గ్రామంలో చలివేంద్రం, ప్రారంబించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి తమ తల్లి తండ్రి జ్ఞాపకార్ధంగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తానని తెలిపారు.గతంలో గ్రామంలో ఉన్న నిరుపేదలకు అనేక సహాయాలు చేశానని గుర్తు చేశారు. ముందు భవిష్యత్తులో గ్రామస్తుల సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వీరభద్రం, రాయల వెంకటేశ్వర్లు, కడెం బాబు,నరేష్,బాధారబోయిన నాగన్న, అనంతుల ఉపేందర్ , అవినాష్, ప్రసాద్, గ్రామస్తులు,తదితరులు ఉన్నారు'

# తిమ్మక్క భౌతికాయానికి నివాళులర్పించిన వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



గుడిబండ స్వర్ణ సాగరం మార్చి 24

గుడిబండ మండలం శంకరగల్లు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు హనుమంతరాయప్ప భార్య తిమ్మక్క వయస్సు 104 సంవత్సరాలు ఆమె సోమవారం వారి స్వగృహం నందు అకస్మిక మరణం చెందినారు. అది తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప వారి గ్రామానికి చేరుకొని తిమ్మక్క భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మీకు అండదండలుగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి నాగేంద్ర, మాజీ వక్కలిగా డైరెక్టర్ నాగన్న, బి టి గోవిందప్ప, విరక్యాతప్ప, నాగేంద్రప్ప తదితర స్థానిక వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# దాసరి సురేష్ చైతన్య ని కలిసిన రమణయ్య

గూడూరు స్వర్ణసాగరం మార్చి 24



వాకాడు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రమణయ్య సోమవారం గూడూరు డివిజన్ లెవల్ SC,& ST% అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ దాసరి సురేష్ చైతన్య మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ సురేష్ చైతన్యకి డివిజన్ లెవల్ %జ,డ జు% అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అలాగే సురేష్ చైతన్య లాయర్ గామంచి గుర్తింపు తెచుకున్నాడని అలాగే రష్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి సంస్థ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారని ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆయన అన్నారు అనంతరం సురేష్ చైతన్య మాట్లాడుతూ తనకు డివిజన్ లెవల్ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించిన గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు మా అన్న పాసిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు నాకు ఇచ్చిన బాధ్యతలు గూడూరు డివిజన్ లోని ఎస్సీ,ఎస్టి,బిసి ల సమస్యల పరిష్కారానికి నా వంతు నేను కృషి చేస్తానని తెలిపారు ఈరోజు నుండి ప్రజల సమస్య పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ తిరుమల శెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య యాత్రలకు విశేష ప్రజాదరణ

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 25

రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నట్లు నెల్లూరు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారుతమ పార్టీ చైతన్య యాత్రల సందర్భంగా ప్రజలు అనేక సమస్యలను తమ దృష్టికి తెచ్చారన్నారు. వీటి పరిష్కార సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కరించేందుకు సాయి శక్తుల కృషి చేస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘంమండల కార్యదర్శి పచ్చ మధు మాట్లాడుతూఉపాధి హామీ పథకం 200 వందలరోజులు పని దినాలు కల్పించాలని కేరళ తరహాలో రూ 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని మల్లికార్జునపురం గిరిజన కాలనీలో జగనన్న గృహాలు 100కు పైగా అసంపూర్తి నిర్మాణంతో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాలుగు పడకల వైద్యశాల బేస్ మట్టం వరకు నిలిచి పూర్తి కాలేదన్నారుఇసుక పాలెం ఆర్టీసీ బస్టాండ్ శుభ్రం చేసి ప్రయాణికులకు వీలుగా ఆయా బస్సులు బస్టాండ్ నుంచి పోయే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్




స్టేషన్కు సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ జూనియర్ కళాశాల వద్ద అల్లరి మూకలనుఅరికట్టాలనిపోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.దోమల నివారణకు ఆయా పంచాయతీలు చొరవ చూపాలన్నారు.రైతాంగానికి పుట్టికి19720 రూపాయలుమద్దతు ధర ప్రకటించాలన్నారుఇతర సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు .నెల్లూరు జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా మాట్లాడుతూ ఢిల్లీ కార్యక్రమానికి సంఘీభావన తెలిపారు పాత పద్ధతిలో ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా కూటమిపాలకులు స్పందించాలన్నారుసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దారుకు అందజేశారు ఈ నిరసనకార్యక్రమంలోమండలకమిటీ సభ్యులుబండి శౌరి మోచేర్ల రాథయ్యవేగూరు వెంకయ్య ఇనమాల కొండయ్య కాల్ తిరెడ్డి రమణమ్మ కందిపాటి రమణమ్మఅజ్మవీరయ్య పెంచలయ్య నాశన పరశురామయ్య ఆరణిగోపి శివ గణేష్ దయాకర్ వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### 10 మంది బాధితులకు రూ.12.57 లక్షలు పంపిణీ

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు

### సీఎం చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే ధన్యవాదములు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం మార్చి 24

సత్యవేడు నియోజకవర్గంలోని 10 మంది బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ మొత్తం రూ.12,56,638/- చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంజూరు చేయించడంతో పాటు వాటిని వారి వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేస్తూ శభాష్ అనిపించుకున్నారు.నియోజకవర్గం లోని సత్యవేడు, నారాయణవనం, వరదయ్య పాలెం, బుచ్చినాయుడు కండ్రిగ, కేవిబి పురం మండలాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన 10 మంది లబ్దిదారుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సత్యవేడు మండలం:

1. ఎం. చంద్ర. - 1,95,999/-
2. డి.శివ. - 53,333/-
3. ఎం.ఈశ్వరయ్య - 51,512/-
4. సి.నాగయ్య. - 1,97,819/-

నారాయణవనం మండలం

1. టీ.కే. దొరైరాజ్ - 30,000/-
2. ఏ.కే.మలర్ కోడి - 1,55,138/-

వరదయ్యపాలెం మండలం

1. జి.మారెయ్య. - 1,00,000/-
2. బి.అరుణ - 2,00,000/-

బుచ్చినాయుడు కండ్రిగ మండలం

1. పి.మురళినాయుడు-189523/-

కేవిబి పురం మండలం

1. ఎన్.గౌతమి. - 83,314/-

మొత్తం - 12,56,638/-



ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నుండి చెక్కులు అందుకున్న లబ్దిదారులు మాట్లాడుతూ తమ కష్టాలను గుర్తించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించడంతో పాటు మా చేతికి చెక్కును అందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన కోరిక మేరకు ఇంత మందికి ఇంత పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి ఆదుకున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసిటీ-కెలాగ్స్ వితరణ..

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పన





శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 24, 2025:

పిల్లలకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యం అని గుర్తించిన శ్రీసిటీ ఫౌండేషన్, స్థానిక పరిశ్రమలు సహకారంతో పరిసర ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద పలు క్రీడా వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఇటీవల శ్రీసిటీ పరిధిలోని మాదన పాలెం, ఇరుగుళం జడ్పి హైస్కూళ్లు, రామచంద్రపురం, గొల్లవారిపాలెం, వానెల్లూరు ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా క్రీడా వసతులను కెలాగ్స్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసింది. కార్పొరేట్ సామాజిక భాద్యత చర్యల్లో భాగంగా సుమారు 8 లక్షలు వెచ్చించి, చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, జారుడుబండ, తిరుగుడు బల్ల (మెర్రిగో), సీ-స వంటి ఇతర పలు ఆట వస్తువులను అమర్చారు. క్రీడా వస తుల ఏర్పాటు కావడం పట్ల ఆయా పాఠశాలల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



# ఐరాల ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన భువనేశ్వరి

ఐరాల, మార్చి 24 స్వర్ణసాగరం



ఐరాల ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన భువనేశ్వరి. సోమవారం ఐరాల ఎంపీడీవో సెలవుపై వెళ్లడంతో ఆ స్థానంలో ఐరాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమవారం ఇంచార్జ్ ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టారు, సోమవారం నుండి గురువారం వరకు సెలవు పెట్టడంతో, భువనేశ్వరి బాధ్యతలు చేపట్టారు.

# పూతలపట్టు తాసిల్దార్ ను సన్మానించిన పూతలపట్టు ప్రెస్ క్లబ్ సభ్యులు

పూతలపట్టు స్వర్ణసాగరం మార్చి 24



పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు ను కలిసి దుస్సాలువ తో ఘనంగా సన్మానించిన పూతలపట్టు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పూతలపట్టు ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడు మణి ఉపాధ్యక్షుడు హేమకుమార్, కార్యదర్శి రమణ,మణి ఆనంద్ లో పాల్గొన్నారు.

# మరదవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జిల్లా టాస్క్ ఫోర్స్ వైద్య బృందం.



వరదయ్యపాలెం,స్వర్ణ సాగరం మార్చి 24

వరదయ్యపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మరదవాడ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సోమవారం తిరుపతి జిల్లా మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం డిపిఎంఓ డాక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది.మొదట ఆరోగ్య కేంద్రం లోని రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బంది, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే గర్భవతులకు, బాలింతలకు,కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వివరించడం జరిగింది.ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, జననీసురక్ష యోజన,తదితర ఆరోగ్య పథకాల గురించి వివరించారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య తనిఖీ బృందం (మెడికల్ టాస్క్ ఫోర్స్ అధికారి) డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గణాంక అధికారి నాగేంద్ర,జిల్లా కార్యక్రమ అధికారి ప్రకాష్,హెల్త్ సూపర్వైజర్ నరేష్,వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ కుమార్,డాక్టర్ ద్వైత,సామాజిక ఆరోగ్య అధికారి మధుసూదన్,ఆరోగ్య పర్యవేక్షకురాలు జయలక్ష్మి,ఎంఎల్హెచ్పిలు,గ్రామ ఆరోగ్యకార్యదర్శులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



### కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన

### క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలిమున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 24

క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సృజన తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాల నుండి పట్టణంలోని పురవీధులలో క్షయ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు జ్వరము క్రమంగా బరువు దగ్గుట దగ్గినప్పుడు రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నటువంటి వారికి టీబీ లక్షణాలు ఉండవచ్చని ఆమె తెలియజేశారు. అటువంటివారు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు కమ్యూనిటీ సెంటర్ నందు కళ్లె పరీక్షలు ఉచితంగా పరీక్ష చేయబడును.వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులు పంపిణీ మరియు కుటుంబ సభ్యులకు ముందు జాగ్రత్తగా సి వై టి బి మంటాక్స్ టెస్ట్ పాజిటివ్ ఉన్నవారికి మందులు ఉచితంగా అందజేయబడును. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ సుబ్బయ్య తిరుపతిరెడ్డి టీబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బాబురావు వైద్యాధికారి డాక్టర్ ఫణి డిపిఎంఓ ప్రసాద్ రెడ్డి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు సి టీసీ కౌన్సిలర్ శ్రీనివాస్ ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన దాసరి సురేష్ చైతన్య

గూడూరు స్వర్ణ సాగరం మార్చి 24



గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ నందు ఎమ్మెల్యే నివాసంలోని గూడూరు డివిజన్ లెవల్ SC,& STఅట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ దాసరి సురేష్ చైతన్య గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ సురేష్ చైతన్య డివిజన్ లెవల్ SC,& ST అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు అలాగే సురేష్ చైతన్య లాయర్ గామంచి గుర్తింపు తెచుకున్నాడని అలాగే రష్ అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించి సంస్థ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారని ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఆయన అన్నారు అనంతరం సురేష్ చైతన్య మాట్లాడుతూ తనకు డివిజన్ లెవల్ %ూజ,ం ూు% అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించిన గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు మా అన్న పాసిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు నాకు ఇచ్చిన బాధ్యతలు గూడూరు డివిజన్ లోని ఎస్సీ,ఎస్టి,బిసి ల సమస్యల పరిష్కారానికి నా వంతు నేను కృషి చేస్తానని తెలిపారు ఈరోజు నుండి ప్రజల సమస్య పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు.

# సబ్ కలక్టర్ ని కలిసిన దాసరి సురేష్ చైతన్య.



గూడూరు స్వర్ణ సాగరం మార్చి24

గూడూరు సబ్ కలక్టర్ కార్యాలయింలో సబ్ కలెక్టర్ రాగవేంద్ర మినాని గూడూరు డివిజన్ లెవల్ SC,& ST అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ దాసరి సురేష్ చైతన్య మర్యాదపూర్వకం గా కలిసారు ఆయన వెంట మరో కమిటీ సభ్యులు రావురు సురేంద్ర పాల్గొన్నారు. అనంతరం సురేష్ చైతన్య మాట్లాడుతూ నాకు మెంబర్ గా అవకాశం కల్పించిన గూడూరు శాసన సభ్యులు పాసిం సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను అన్నారు గూడూరు డివిజన్ లోని ఎస్సీ,ఎస్టి,బిసి ల సమస్యల పరిష్కారానికి నా వంతు నేను కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి తిరుమల శెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు ఏపీవోగా ఇందు

పూతలపట్టు స్వర్ణ సాగరం మార్చ్ 24



పూతలపట్టు ఏపీలోగా ఇందు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈమె ఇంతకుముందు వెదురు కుప్పం మండలంలో పనిచేస్తూ బదిలీపై పూతలపట్టు కు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు ద్వారా కూలీలకు పని కల్పిస్తామని కూలీలు వలస పోకుండా అరికడతామని తెలిపారు.

# అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ

రోళ్ల స్వర్ణ సాగరం మార్చి 24



రోళ్ల ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అంగన్వాడీ కార్యకర్తలకు రెండవ విడత శిక్షణ ప్రారంభించారు. పోషణ బి పడాయి బి నవచేతన కార్యక్రమంలో భాగంగా ఏడవ నెల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు అలాగే మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్ర లో పూర్వ ప్రాథమిక విద్యను అంది ంచేందుకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, సిడిపిఓ నాగమల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయులు అలీముల్లా అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆదేశాలతో చలివేంద్రం ను ప్రారంభించిన ఎస్ ఐ నరసింహులు



ఐరాల ,మార్చి 24 స్వర్ణసాగరం

ఎస్పీ ఆదేశాలతో చలివేంద్రం ప్రారంభించిన ఐరాల ఎస్ఐ నరసింహులు. సోమవారం ఐరాల మండలం పొలకల గేటు నందు చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాలతో చలివేంద్రమును ప్రారంభించారు. ఐరాల ఎస్సై నరసింహులు మాట్లాడుతూ నిత్యం పొలకల గేటు నందు రద్దీగా ఉండే ప్రదేశం లో ప్రజలకు నీటి ఎద్దటి లేకుండా ప్రజలకు నీటి సౌకర్యం తాగడానికి కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, పొలకల సంత గేటు ప్రజలుపాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా సునీల్ కుమార్ అచ్చారి నియామకం

ఐరాల ,మార్చ్ 24 స్వర్ణ సాగరం



ఐరాల మండలం బిజెపి మండల అధ్యక్షుడిగా సునీల్ కుమార్ అచ్చారి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రం ఐరాలలో ఆ పార్టీ అధ్యక్షుడు కే.వి చంద్రమోహన్. పూతలపట్టు నియోజకవర్గం ఇన్చార్జులు భాను ప్రకాష్, సుజిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎ .కుమార్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా పి .సునీల్ కుమార్ ఆచారి, ప్రధాన కార్యదర్శులు సి. అశోక్. టీ. గుణశేఖర్ లు ఎన్నికయ్యారు. అలాగే పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి .పరదేశి , బి. ప్రకాష్, జయ చంద్ర రెడ్డి, చిట్టిబాబు రెడ్డి, రాజేంద్ర నాయుడు, టి .బాలాజీ, ఎస్ రావు కుమార్, జి వీరస్వామి నాయుడు, ఈశ్వరయ్య, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వారధి ట్రస్ట్ ద్వారా డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వితరణతో లబ్ధిదారులకు కళ్ళజోళ్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం/మార్చి 24, స్వర్ణ సాగరం లి

జంగారెడ్డిగూడెం నాలుగో వార్డ్ ఇందిరానగర్ కాలనీలో కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దివ్యసన్నిధిలో సోమవారం ఉదయం వందమంది లబ్ధిదారులకు వారధి ట్రస్ట్ వ్యవస్థాపకుడు, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణకర్త మరియు నాలుగో వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ ఆధ్వర్యంలో డాక్టర్ కాకర్ల రామచంద్ర బాబు వితరణతో అందజేసిన 30 వేల రూపాయలు విలువగల కళ్ళజోళ్లను పంపిణీ చేశారు వలవల తాతాజీ మాట్లాడుతూ ఫిబ్రవరి 9 న జరిగిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి అష్టమ వార్షికోత్సవంలో భాగంగా వారధి ట్రస్ట్, రాజమండ్రికి చెందిన గౌతమి నేత్రాలయ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో పరీక్షలు చేపట్టిన నేత్రవైద్య నిపుణులు సూచించిన వందమంది లబ్ధిదారులకు తమ చిన్ననాటి మిత్రుడు జంగారెడ్డిగూడెం సుశీల హాస్పిటల్ అధినేత డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వ్యక్తిగత వితరణతో కళ్ళజోళ్ళు ఉచిత పంపిణీ నిమిత్తం అందజేశారని వాటిని ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేశామని ప్రతి సంవత్సరం ఇదే రీతిలో డాక్టర్ కాకర్ల ఇస్తున్న సహకారంకు వారధి టెస్ట్ తరపున ధన్యవాదాలు తెలిపారు.పాల్గొన్న సామాజికవేత్త కేఎల్ఎన్ ధనకు మార్ మాట్లాడుతూ వారధి ట్రస్ట్ నిస్వార్థ, పారదర్శక సేవా నిరతి దాతల హృదయాలను తాకిందని, వలవల తాతాజీ తోటి తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ సేవాసహకారం అందిస్తున్న డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు స్నేహవారధిగా నిలిచారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వలవల మేరీ సుశీలా, మద్దిపాటి శ్రీను,గుర్రం



వీరబాబు,పెదవేగి రాంబాబు ,బసవరాజు వేణు తీయాల ప్రసన్న దివాస్ సింగ్, కాసగాని రామారావు,తియ్యాల ప్రసాదుతో పాటు వారధి ట్రస్ట్ సభ్యులు, శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ కమిటీ పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 45 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్

చిత్తూరు,స్వర్ణ సాగరం, మార్చి 24

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు డి.టి.సి. డి.ఎస్పీ జె.రాంబాబు ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్.పి గారు అన్నారు. ఈ



ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది,అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు అందాయి , వాటి వివరాలుచీటింగ్ %–%2, కుటుంబతగాదాలు %–% 12, వేధింపులు %–% 4, ఇంటి తగాదాలు %–% 4, భర్త వేదింపులు %–% 1, భూ తగాదాలు %–% 13, డబ్బు తగాదాలు %–% 5 చిన్నపాటి గొడవలు %–% 1, దారి సమస్యలు –1, ఆస్తి తగాదాలు %– 2.

# ప్రభుత్వం మద్యం పాలసీకి వ్యతిరేకంగా నడుచుకునే షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలి



మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్

దేవరపల్లి. స్వర్ణ సాగరం

ప్రభుత్వ మద్యం పాలసీకి వ్యతిరేకంగా నడుచుకునే షాపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్ డిమాండ్ చేశారు.తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి, గౌరీపట్నం వైన్ షాపులలో అధిక ధరలకు మద్యం విక్రయించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం నాడు షాపును మూసేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో బాటిల్ పై పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని వినియోగదారులు తనకు ఫిర్యాదు చేయడంతో విషయాన్ని స్థానిక ఎక్సైజ్ సీఐ దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం పాలసీకి వ్యతిరేకంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే పార్టీ తరపునుంచి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి మద్యం ధరలను అరికట్టాలని ఆయన కోరారు.

# నరసింహ బౌతికకాయానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళి



నాగలాపురం -స్వర్ణ సాగరం మార్చి 24:

నాగలాపురం మండలం కృష్ణాపురంలో విద్యుత్ శాఖ రిటైర్డ్ లైన్ మెన్ పి.నరసింహ (85) అనారోగ్యంతో మరణించారు.ఈ సమాచారం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం సోమవారం ఉదయం 10 గంటలకు కృష్ణాపురంలోని నరసింహ స్వగృహానికి చేరుకుని భౌతికకాయానికి నివాళి అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,లైన్ మెన్నరసింహ ఆత్మకు శాంతి కలగాలని,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎంపీటీసీ ప్రేమ సెల్వ కుమార్,ఎస్.ఎం.సురేష్,మాజీ ఎంపీపీ మురళి,వెంకటేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# 2030కి క్షయవ్యాధి నిర్మూలించే దిశగా ర్యాలీ నిర్వహణ

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 24





ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సంధర్భంగా రేణిగుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఛత్రప్రకాష్ రెడ్డి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి క్షయవ్యాధి ని అంతం చేయాలనే లక్ష్యం తో అందరూ కలిసి పనిచేయాలని డాక్టర్ పిలుపు నిచ్చారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండడం, దగ్గినపుడు గళ్ళ(తెమడ), రక్తం పడడం, తరచుగా జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించి దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీనికై మీరు అవసరమైతే మీ ఊరి ఆశాకార్యకర్త, ఎఎన్ఎం, ఎమ్ఎల్హెచ్పీ ల సహాయం తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వ్యాధి నిర్ధారణ కై ఎక్స్ రే, సీ టీ స్కాన్ పరీక్షలు చేయించి ప్రత్యేక నర్యవేక్షణలో డాట్స్ ద్వారా ఖరీదైన మందులు ఉచితంగా మ్రింగించడం జరుగుతుందని తెలియజేశారు. క్షయరోగి మందులు వాడే సమయంలో డీబీటీ ద్వారా పోషకాహారం తీసుకోవడానికి నెలకు %=0% 1000/–వారి బ్యాంకు అకౌంట్ లో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ర్యాలీ లో సీపీఎంఓ మునిసుబ్బరామి రెడ్డి, సీహెచ్ ఓ హైమావతి, హెల్త్ సూపర్వైజర్లు నాగరాజు, కామరాజు, టీబీ సూపర్వైజర్ సుమశ్రీ, ఎఎన్ఎం లు,ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతమ్మ దొరువుఆక్రమణపై మైపాడు,నరసాపురం గ్రామస్తుల నిరసన



రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం మార్చి 25

మండలంలోని మైపాడు నరసాపురం గ్రామస్తులు అనాదిగా కర్మ క్రతువులు జరుపుకుంటూ తరతరాలుగా స్థానిక ప్రజలు ఉపయోగించుకుంటున్న పార్వతమ్మ దొరువుఆక్రమణకు గురైంది.ఈ విషయమై ఆక్రమణదారును ప్రశ్నించగా దౌర్జన్యానికి దిగినట్లు తెలిపారు ఈ దొరువునుఆక్రమణ నుంచి కాపాడాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న నరసాపురంమైపాడు లో రాయలసీమ కడప సంస్కృతి చోటు చేసుకోవడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల రీసర్వే లో కొందరు రెవిన్యూ అధికారులసహాయంతో దొరువుఆక్రమణకు గురైనట్లు వారు ఆరోపించారు. దొరువు కాపాడాలంటూనినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు

# అసెంబ్లీ అయినా మున్సిపల్ సమావేశమైన రూల్స్ పాటించాల్సిందే

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 24**

కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం పురపాలక సంఘం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన పురపాలక సంఘ బడ్జెట్ సమావేశం మరియు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి కనిగిరి శాసనసభ్యులు మరియు పురపాలక ఎక్స్ అఫీషియో సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి హాజరైనారు. ఈ సమావేశం లో మినిట్స్ మెయింటెన్స్ చేయకపోవడంతో అధికారులు, సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసి సమావేశం వాయిదా వేయండి మరల సమావేశం



నిర్వహిందామని అసహన వ్యక్తం చేశారు.అసెంబ్లీ అయినా మున్సిపల్ సమావేశమైన రూల్స్ పాటించాలిసిందే అన్నారు.

కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కౌన్సిల్ ఏర్పడి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దాదాపు 40 సంవత్సరాల నుంచి ఒక పదవి తీసుకొని కనిగిరి ప్రాంతానికి ఎన్నో చేయాలనే ఆశతో కలలు కన్నానని అవకాశం వచ్చిన ఈ నాలుగేళ్లలో నా కలలు నీరు గారిపోయాయని చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. మనందరి అదృష్టం బాగుండి గడచిన ఎన్నికల్లో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపొంది రావటం మళ్లీ నా ఆశలు ఇప్పుడిప్పుడే చిగురిస్తున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో సభ్యులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ జోలికి వద్దు జీవితాలను నాశనం చేసుకోవద్దు

## కనిగిరి సీఐ ఖాజావలి

**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 24**

క్రికెట్ బెట్టింగుల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని కనిగిరి సి ఐ ఖాజావలి సూచించారు.

సోమవారం కనిగిరి మండలం పరిధిలోని అజీస్ పురం గ్రామం నందు జరిగిన అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కనిగిరి పరిసర ప్రాంతంలో క్రికెట్ బెట్టింగుల నిర్వాహకులు, పందెపు రాయుళ్లపై ప్రత్యేకంగా నిఘా ఉంచామన్నారు. క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడిన, నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని సి ఐ హెచ్చరించారు.బెట్టింగ్ యాప్ వల్ల తల్లిదండ్రులు నమ్ముకుని వచ్చిన భార్య పిల్లలు నమ్మి సహాయం చేసిన స్నేహితులు అందరూ రోడ్డున పడతారని జాగ్రత్తగా ఉండాలని అవగాహన కలిగించారు.జిల్లా ఎస్ పి ఏ. ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు యువత బెట్టింగుల జోలికి వెళ్లకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీరామ్ మాట్లాడుతూ బెట్టింగ్ యాప్స్ పై అవగాహన కలిగించారు. బెట్టింగ్ యాప్స్ కి జోలికి వెళ్లొద్దని జీవితాలను నాశనం చేసుకోవద్దని బెట్టింగ్ యాప్స్ మాయలో పడవద్దని తెలిపారు.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు.గతంలో బెట్టింగ్ ఆడినవారి జాబితా పోలీస్



డిపార్ట్మెంట్ వద్ద ఉందని వారి కదిలికలపై నిఘా ఉంచామని అన్నారు.తల్లిదండ్రులు కూడా వారి పిల్లల కదలికలు ప్రవర్తన గమనించాలని కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఏనుబూరి ప్రభాకర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,రిటైర్డ్ ఎం ఈ ఓ నాగి రెడ్డి,ధనరాజు, రాజేష్,గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మతోన్మాద రాజకీయాలను తరిమికొడదాం

**దేశంలో సహజ వనరులును**

**అంబానీ అదానీ లకు దోసిపెడుతున్నా మోదీ ప్రభుత్వం**

**సిపిఐ జాతీయ కార్యవర్గ వర్గ సభ్యులు**

**అక్కినేని వనజ విమర్శ**

**రాజమండ్రి:** మతోన్మాద రాజకీయాలను దేశం నుండి తరిమికొడదామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ పిలుపునిచ్చారు .
సోమవారం మధ్యాహ్నం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ కూటమి మరొకసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతం పేరుతో ప్రజలను విడదీసి వివాదాలను సృష్టిస్తానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ విధానాల వలన లౌకిక ప్రజాతంత్ర వాదానికి దేశంలో పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.
ప్రపంచంలోనే ధనవంతులుగా కార్పొరేట్ వర్గాలు ఎదిగిపోయేందుకు గాను మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. 77 సంవత్సరాల స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా ఇంకా దేశంలో 40 శాతం మంది దారిద్యంలో ఉన్నారని దీనికి కారణం పాలకుల విధానాలే అని ఆయన అన్నారు.
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో అన్ని సహజ వనరులను అంబానీ ఆదానీలకు దోసి పెడుతోంది అని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడం




లేదని విమర్శించారు.
రాష్ట్రంలో పేదలకిచ్చే ఇళ్లస్థలాల కోసం రూ.10 వేల కోట్లు కేటాయించి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేసేందుకు, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీనపరచేందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా ఆమె కోరారు
పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం. పట్టణాల్లో, గ్రామాల్లో పేదలకిచ్చే ఇళ్లస్థలాలను నివాసయోగ్యంగా, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలని ఆమె అన్నారు గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లేఅవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలిని రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలిని అలాగే పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని మీరు ప్రకటించారు. కాని సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు అధికంగా పెరిగిన రీత్యా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలకు చొప్పున మంజూరు చేయాలిని ఆమె అన్నారు.
గతంలో టీడీపీ ఉన్న కాలంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఆ తదుపరి అధికారంలోకొచ్చిన వైసిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించకుండా నిరుపయోగంగా మార్చింది. కావున టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి, మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు స్వాధీనపరచేందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నానమని ఆమె అన్నారు డిమిలేషన్ పేరుతో మోడీ ప్రభుత్వం రాజకీయ గేమ్ ఆడుతున్నారని ఆమె విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ సిపిఐ రాజకీయ ప్రచార జాత ఎప్రైల్ 14 తో ముగిస్తామని 9 న భీమోలు లో సభ ఏర్పాటు చేస్తామని అన్నారు వచ్చే నెల నుండి మే 15 వరకు శాఖ మహాసభలు నిర్వహించాలని జూలై చివరి వారంలో రాజమండ్రి లో జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని మధు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి కొండలరావు, కె జ్యోతిరాజు, పి లావణ్య, తోట లక్ష్మణ్, చింతల పూడి సునీల్, పంతం నాగేశ్వరరావు,కె శ్రీనువాస్ ,జట్ల సంఘము కార్యదర్శి సప్ప రమణ,
ఏ ఐ వై ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి త్రిమూర్తులు, కె రామకృష్ణ, కేత నాగేశ్వరరావు నాగరాజు, అప్పలరాజు ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా అధ్యక్షులు కె ఉష రాణి తదితరులు ప్రసంగించరు

# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా..

**కంపెనీలు కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయం..**

**రైతుల వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి..**

**కోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యం..**

**ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా..**

**ఏలూరు మార్చి 24 :** కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు.ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వమే రంగంలోకి దిగి కోకో రైతుల వద్ద ఉన్న కోకో గింజలను వెంటనే కొనుగోలు చేయాలని, ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలకు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు.ఉద్యాన శాఖ నుండి రావాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి, పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం పరిధి ఆయిల్ పామ్ రైతు సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు వివిధ మండలాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

# జాతీయ క్షయ నివారణ దినోత్సవం కార్యక్రమం



**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 24:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం జాతీయ క్షయ నివారణ దినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ నిర్వహించి డాక్టర్ విజయ చందర్ సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ఆరోగ్య విద్య బోధిస్తూ క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియల్ లేప్రేఅని బ్యాక్టీరియా వలన వస్తుంది రోగి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది అన్నారు రెండు వారాలకు మించి దగ్గు., జ్వరం ,బరువు తగ్గుట ,ఆకలి తగ్గుట దగ్గినప్పుడుగళ్ళలో రక్తంపడుట మొదలగు లక్షణములు ఉన్నచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గళ్ళ పరీక్ష చేసుకొని నిర్ధారించుకుని మందులు వాడాలని సూచించారు మందులు పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభించును జబ్బు రాకుండా నివారించుటకు పుట్టినప్పుడు పిల్లలకు బీసీజీ టీకా ఇప్పించాలి మరియు జాతీయఆరోగ్య మిషన్ ద్వారా ప్రభుత్వము 18 సంవత్సరములు పైబడి మద్యం ,పొగ త్రాగేవారికి 60 సంవత్సరములు పూర్తయిన ప్రతి ఒక్కరికి మరియు వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు అడల్ట్ బి సి జి టీకాలు ఇవ్వడం జరుగుతున్నది అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ చందర్, డాక్టర్ శాలిని సూపర్వైజర్లు గోపి పుష్పలత ల్యాబ్ టెక్నీషియన్ జిలానిసిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన నాయకులు.



**ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.**

**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మార్చి 24**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలుకు అండగా నిలబడుతుంది.మీకు కష్టం ఎదురైనప్పుడు మీకు పెద్ద కొడుకుగా ఆదుకుంటానని సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పి ఉన్నారు.ఆసుపత్రికి పెట్టిన ఖర్చులలో తనవంతు సహాయంగా ముఖ్యమంత్రి తన సహాయ నిది నుండి కొంత మొత్తాన్ని చెక్కులు రూపంలో అందజేస్తున్నారు. అందులో భాగంగా వరదయ్యపాలెం కు చెందిన కల్లూరు సుదేవ్ %ఎ/శీ% కల్లూరు పుష్ప కు రూ.1,52,306/-,కిలారి మాధవనాయుడు కు రూ.30,000/-,ఎస్ అశోక్ కు రూ.20,000/-, చెక్కును అందజేయడంతో పాటుగా,ముఖ్యమంత్రి ఒక లేఖను కూడా పంపారు.ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో టీడీపీ నాయకులు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు, కూటమి నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జి పన్నెం నిర్మల్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పవన్ కుమార్ శ్రీరామినేని,పార్లమెంట్ అధికార ప్రతినిధి నూతలపాటి హరిప్రసాద్,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి దశరదన్,సీనియర్ టీడీపీ నాయకుడు నూతలపాటి శ్రీనివాసులు నాయుడు,చలపతి నాయుడు,కేతినేని మోహన్ నాయుడు,నాగరాజు,గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడే జ్వాలాముఖి ఆలయ హుండీ లెక్కింపు దేవస్థానం అధికారుల వెల్లడి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 25**

మండలంలోని వరిగొండ శ్రీ జ్వాలాముఖి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ప్రతిఆరు మాసాలకు ఒకసారి హుండీ లెక్కింపు జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ హుండీ లెక్కింపు జరగనుంది

# బిజినెస్

## పసిడి ప్రియులకు అలర్ట్.. తగ్గిన బంగారం ధరలు..



పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ప్రతిరోజు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి గత కొంత కాలం నుంచి బులియన్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు భారీగా పెరిగాయి.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ప్రతిరోజు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 24 మార్చి 2025 సోమవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.82,290 ఉండగా.. 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.89,770 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,00,900 గా ఉంది. బంగారం పది గ్రాములపై రూ.10 మేర.. వెండి కిలోపై రూ.100 మేర ధరలు తగ్గాయి.. అయితే.. ఈ ధరలు ప్రాంతాల వారీగా మారుతుంటాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,700 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,700లుగా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,440, 24 క్యారెట్ల ధర రూ.89,970 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,770 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల రేటు రూ.89,770 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,290, 24 క్యారెట్ల ధర రూ.89,770 గా ఉంది.

## నాలుగు రోజుల్లో కొత్త బుల్లెట్ బండి లాంచ్!



భారతదేశంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్‌ను బుల్లెట్ బండి అని ముద్దుగా పిలుచుకుంటారు. దేశంలో వయస్సుతో సంబంధం లేకుండా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్ ఫ్యాన్స్ ఉంటారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇటీవల కాలంలో ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీ నేపథ్యంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ కూడా ఎప్పటికప్పుడు కొత్త బైక్స్‌ను మార్కెట్‌లో లాంచ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో భారతదేశంలో మరో నాలుగు రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ లాంచ్ కానుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ మార్చి 27న భారతదేశంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్లాసిక్ 650ను విడుదల చేయనుంది. 650సీసీ క్రూయిజర్ బైకెన్ 650, సూపర్ మీటియర్ 650, ఇంటర్ సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, బేర్ 650 తర్వాత బ్రాండ్ నుంచి రిలీజ్ అయ్యే బైక్ క్లాసిక్ 650.రాయల్ ఎన్‌ఫీల్డ్ గత సంవత్సరం కొత్త క్లాసిక్ 650ని ఆవిష్కరించింది. డిజైన్ పరంగా ఇది క్లాసిక్ 350లో మాదిరిగానే రెట్రో లుక్‌తో లాంచ్ చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్‌లో 647 సీసీ, ఎయిర్/ఆయిల్-కూల్డ్, ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ 46.4 హెచ్‌పీ పవర్, 52.3 ఎన్‌ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేసి స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్‌తో వస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 క్లాసిక్ ఇంజిన్, అండర్ పిన్నింగ్‌లను షాట్గన్ 650తో పంచుకుంటుంది. ఇది ఒకే ఫ్రేమ్‌తో వస్తుంది. అలాగే ఒకేలాంటి సస్పెన్షన్ సెటప్‌ను ఉపయోగిస్తుంది. రాయల్ ఎన్‌ఫీల్డ్ 650 సీసీ క్లాసిక్ బైక్ సింగిల్ 320 ఎంఎం డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 300 ఎంఎం సింగిల్ డిస్క్ బ్రేక్స్‌తో వస్తాయి. క్లాసిక్ 650 బైక్ డ్యూయల్ ఛానల్ ఏబీఎస్‌తో ఆకట్టుకుంటుంది.

# ఐదవ అతిపెద్ద దేశంగా భారత్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఖీ 25లో భారతదేశ +ఖూ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. జర్మనీ, జపాన్ తర్వాత ప్రపంచంలో +ఖూ పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఖీ25లో భారతదేశ +ఖూ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (×వీఖీ) విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ +ఖూ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. (×వీఖీ)డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. గత 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తి (+ఖూ )ని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని (×వీఖీ) డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో




4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా +ఖూ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో +ఖూ పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. (×వీఖీ)డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ +ఖూ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ +ఖూ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి.

# రికార్డు దాటిన టాటా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్లు

గృహ విద్యుత్తు దాదాపుగా ప్రతి రాష్ట్రంలోనూ వినియోగదారులకు భారంగానే మారుతోంది. ఈ నేపథ్యంలో గృహ వినియోగదారులకు పాతికేళ్ల వరకు పైసా కరెంటు బిల్లు కట్టనవసరం లేకుండా.. ఇంటికి రాయితీపై తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్తు వెలుగులు పంచే ఒక పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. దీనికి అనుగుణంగానే టాటా పవర్ వారు తీసుకొచ్చిన సోలార్ పానెళ్లకు ఆదరణ పెరుగుతోంది. తాజాగా వీటి విక్రయాలు రికార్డు స్థాయిని దాటేశాయి. ఎండాకాలం రాగానే ముందుగా గుర్తొచ్చేది.. గుండె గుబేలుమనిపించేది కరెంటు చార్జీలే. దీని నుంచి కాపాడుకునేందుకు చాలా మంది సోలార్ పానెళ్ల వినియోగంపై మొగ్గు చూపుతున్నారు. సోలార్ పానెళ్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు సైతం మద్దతునిస్తున్నాయి. అందులో భాగంగానే కేంద్రం సూర్య ఘర్ యోజన పథకాన్ని కూడా తీసుకొచ్చింది. ఇంటిపై సోలార్ పానెళ్లను వినియోగించుకునే వారికి ఏకంగా 30 నుంచి 40 శాతం సబ్సిడీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై అవగాహన పెరిగి సోలార్ పానెళ్ల వాడకం కూడా పెరుగుతోంది. తాజాగా టాటా పవర్ సంస్థ సోలార్ పానెళ్ల విక్రయాల్లో రికార్డు క్రియేట్ చేసింది. గృహ వినియోగదారులను సౌర విద్యుత్తు వినియోగం వైపు



ప్రోత్సహించి, మామూలు కరెంటు వినియోగాన్ని తగ్గించి వారికి విద్యుత్తు భారం నుంచి ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకమే రూఫ్ టాప్ సోలార్ ప్రోగ్రామ్. దీని ద్వారా ఇంటిపైన సోలార్ ప్యానెళ్లు అమర్చి పగలంతా మీరు సౌర విద్యుత్తు ఉపయోగించుకుని రాత్రి పూట మాత్రం డిస్కంలు సరఫరా చేసే విద్యుత్తును ఉపయోగించుకునేలా చేయడమే ఈ పథకం ప్రత్యేకత. టాటా పవర్ భారతదేశంలో రూఫ్‌టాప్ సోలార్ రంగంలో అద్భుతమైన మైలురాయిని సాధించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకు పైగా రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను పూర్తి చేసిన ఈ సంస్థ, మొత్తం 3 గిగావాట్ల సామర్థ్యంతో ఈ రంగంలో అగ్రగామిగా నిలిచింది. 700కు పైగా నగరాల్లో విస్తరించి, సుస్థిర భవిష్యత్తు కోసం భారత్‌ను ముందుకు నడిపిస్తూ, దేశంలోనే నంబర్ వన్ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా తన స్థానాన్ని సుదృఢం చేసుకుంది. గత 10 ఏళ్లుగా బ్రిడ్జ్ టు ఇండియా గుర్తింపు పొందిన టాటా పవర్, తమ 'ఘర్ ఘర్ సోలార్' కార్యక్రమం ద్వారా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (పీఎంఎస్జీవై)కు భారీగా తోడ్పడుతోంది. తమిళనాడులోని అత్యాధునిక ప్లాంట్‌లో సర్టిఫికేషన్ పొందిన సోలార్ ప్యానెళ్లను తయారు చేస్తూ, ఈ పథకానికి సాధికారత కల్పిస్తోంది. ఇంకా, 25 ఏళ్ల వారంటీతో కూడిన అత్యుత్తమ నాణ్యత గల సోలార్ మాడ్యూల్స్, సులభమైన ఫైనాన్సింగ్ ఆప్షన్లతో కస్టమర్లకు అండగా నిలుస్తోంది. టాటా పవర్ సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు విద్యుత్ బిల్లులను 80 శాతం వరకు తగ్గించడంతో పాటు, 4-7 ఏళ్లలో పెట్టుబడిని వెనక్కి పొందే అవకాశం కల్పిస్తాయి.

# ఢిల్లీ వదల్లేదు




### లఖ్‌నవూపై ఉత్కంఠ విజయం
### పూరన్, మార్ష్ అర్ధ సెంచరీలు
### అశుతోష్, విప్రజ్ మెరుపు ఇన్నింగ్స్

**ఢిల్లీ ముందు 210 పరుగుల లక్ష్యం.. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు ఫట్.. ఓ దశలో స్కోరు 65/5. ఇంకేం.. లఖ్‌నవూ విజయం నల్లేరుపై నడకే అనుకున్నారంతా. కానీ మిడిలార్డర్ పట్టు వదల్లేదు. ఆశలు లేని స్థితిలో అరంగేట్ర బ్యాటర్ విప్రజ్ నిగమ్ అనూహ్య ఆటతీరుతో ఢిల్లీ అనూహ్యంగా పోటీలో కొచ్చింది. కీలక దశలో అతను నిష్క్రమించినా చివర్లో అశుతోష్ విధ్వంసానికి విశాఖ స్టేడియం హోరెత్తింది. దీంతో ఆఖరి ఓవర్‌లో మరో మూడు బంతులుండగానే మ్యాచ్‌కు ఢిల్లీ అద్భుతమైన ముగింపునిచ్చింది. అటు లఖ్‌నవూకు మాత్రం నిరాశే మిగిలింది.**

**విశాఖపట్నం:** ఐపీఎల్-18లో ఢిల్లీ క్యాపిటల్స్ అదిరే బోణీ చేసింది. సోమవారం సాగర తీరాన అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై వికెట్ తేడాతో ఢిల్లీ నెగ్గింది. చివర్లో ఇరు జట్ల మధ్య విజయం దోబూచులాడినా అశుతోష్ శర్మ (31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 66 నాటౌట్) తుదికంటా నిలిచి ఢిల్లీని గట్టెక్కించాడు. అతడికి విప్రజ్ నిగమ్ (15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 39), స్టబ్స్ (22 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 34) సహకరించారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 75), మిచెల్ మార్ష్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 72) తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. స్టార్క్‌కు మూడు, కుల్దీపనకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఢిల్లీ 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసి నెగ్గింది. శార్దూల్, సిద్దార్థ్, దిగ్వేష్, బిష్ణోయ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా అశుతోష్ నిలిచాడు. కాగా, ఐపీఎల్‌లో ఢిల్లీకిదే అత్యధిక ఛేదన కావడం విశేషం.

**దంచేసిన 'మిడిల్':** భారీ ఛేదనలో ఢిల్లీని ఓటమి అంచుల నుంచి మిడిలార్డర్ బ్యాటర్లు విజయతీరాలకు చేర్చారు. విప్రజ్, అశుతోష్ అదుర్స్ ఆటతీరుతో ఎల్ఎస్‌జీ బౌలర్లను ఆడేసుకున్నారు. అయితే తొలి ఓవర్‌లోనే ఓపెనర్ మెక్‌గుర్క్ (1), అభిషేక్ పోరెల్ (0)లను పేసర్ శార్దూల్ పెవిలియన్‌కు చేర్చాడు. తర్వాతి ఓవర్‌లోనే సమీర్ రిజ్వీ (4)ని స్పిన్నర్ సిద్దార్థ్ అవుట్ చేయడంతో 7 పరుగులకు ఢిల్లీ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో అక్షర్ (22), డుప్లెసి (29) నాలుగో వికెట్‌కు 43 పరుగులు జత చేశారు. స్వల్ప వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్‌కు చేరడంతో 65/5 స్కోరుతో ఢిల్లీ మరింత ఇబ్బందుల్లో పడింది. కానీ ఆ తర్వాత బ్యాటర్లు ఎదురుదాడికి దిగి లఖ్‌నవూకు ఓటమి భయాన్ని రుచి చూపించారు. ముందుగా స్టబ్స్ భారీ షాట్లతో చెలరేగి ఆరో వికెట్‌కు అశుతోషతో కలిసి 48 పరుగులు జత చేశాడు. 13వ ఓవర్‌లో స్టబ్స్ రెండు సిక్సర్లు బాది వెంటనే అవుటయ్యాడు. అనంతరం అశుతోషకు జత కలిసిన విప్రజ్ అనూహ్య రీతిలో చెలరేగాడు. ప్రతీ బంతిని బాదేస్తూ వేగంగా పరుగులు రాబట్టాడు. 14వ ఓవర్‌లో 4,4,6తో 17 రన్స్ అందించాడు. 16వ ఓవర్‌లో అశుతోష్ 6,4.. విప్రజ్ 4,4తో 20 రన్స్ వచ్చాయి. దీంతో ఒక్కసారిగా లఖ్‌నవూ శిబిరంలో ఆందోళన నెలకొంది. అయితే 4 ఓవర్లలో 42 పరుగులు కావాల్సి ఉన్న దశలో విప్రజ్ వెనుదిరగడంతో లఖ్‌నవూ పోటీలోకొచ్చింది. కానీ అశుతోష్ 18వ ఓవర్‌లో 6,4,6తో 17 రన్స్ అందించడంతో మళ్లీ సీన్ మారింది. 19వ ఓవర్‌లో కుల్దీప్ (5) రనౌటైనా అశుతోష్ 6,4తో 16 రన్స్ వచ్చాయి. ఇక ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన వేళ అశుతోష్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు.

**ఆరంభం బాగున్నా..:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఆరంభంలో మెరుపు బ్యాటింగ్ కనబర్చగా.. డెత్ ఓవర్లలో తడబడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్‌ల విధ్వంసానికి 250ం స్కోరు ఖాయమనుకున్న చోట అతికష్టంగా 200 రన్స్ చేరగలిగింది. మూడో ఓవర్‌లోనే మార్ష్ 6,4,6,4తో పేసర్ స్టార్క్‌కు చుక్కలు చూపించాడు. మరో ఓపెనర్ మార్క్రమ్ (15) ఐదో ఓవర్‌లో వెనుదిరిగినా.. పవర్‌ప్లేలో జట్టు 64/1 స్కోరుతో నిలిచింది. అటు 21 బంతుల్లోనే మార్ష్ హాఫ్ సెంచరీ పూర్తయ్యింది. ఇక వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన పూరన్ సైతం ఎదురుదాడికి దిగి ఏడో ఓవర్‌లో మూడు సిక్సర్లతో చెలరేగాడు. అయితే అతడి సులువైన క్యాచ్‌ను రిజ్వీ వదిలేశాడు. ఈ ఓవర్‌లో 25 పరుగులు రావడం విశేషం. ఈ ఇద్దరి దూకుడుతో లఖ్‌నవూ జట్టు పదో ఓవర్‌లోనే 108 రన్స్ సాధించింది. అయితే 12వ ఓవర్‌లో మార్ష్ క్యాచ్‌ను లాంగాన్‌లో స్టబ్స్ పట్టేయడంతో రెండో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు పూరన్ మాత్రం తర్వాతి ఓవర్‌లోనే వరుసగా 6,6,6,6,4తో ఏకంగా 28 పరుగులు రాబట్టాడు. అలాగే 24 బంతుల్లోనే అతడి హాఫ్ సెంచరీ పూర్తయ్యింది. అయితే పంత్ లఖ్‌నవూ అరంగేట్రం డకౌట్‌తో ముగిసింది. లీగ్‌లోనే అత్యంత ఖరీదైన ఈ ఆటగాడిని 14వ ఓవర్‌లో కుల్దీప్ దెబ్బతీశాడు. ఆ వెంటనే ప్రమాదకర పూరన్‌ను స్టార్క్ బౌల్డ్ చేయడంతో లఖ్‌నవూ బ్యాటింగ్ లయ తప్పింది. చివరి ఐదు ఓవర్లలో 39 పరుగులే చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇందులో ఆఖరి ఓవర్‌లోనే మిల్లర్ (27 నాటౌట్) రెండు సిక్సర్లతో 15 రన్స్ ఉండడం గమనార్హం.

**స్కోరుబోర్డు**

**లఖ్‌నవూ:** మార్క్రమ్ (సి) స్టార్క్ (బి) విప్రజ్ 15, మిచెల్ మార్ష్ (సి) స్టబ్స్ (బి) ముకేశ్ 72, పూరన్ (బి) స్టార్క్ 75, పంత్ (సి) డుప్లెసి (బి) కుల్దీప్ 0, మిల్లర్ (నాటౌట్) 27, బదోని (సి) స్టబ్స్ (బి) కుల్దీప్ 4, శార్దూల్ (రనౌట్) 0, షాబాజ్ (సి/సబ్) విజయ్ (బి) స్టార్క్ 9, బిష్ణోయ్ (బి) స్టార్క్ 0, దిగ్వేశ్ రాఠి (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: 7బీ మొత్తం: 20 ఓవర్లలో 209/8బీ వికెట్ల

**ఢిల్లీ:** మెక్‌గుర్క్ (సి) బదోని (బి) శార్దూల్ 1, డుప్లెసి (సి) మిల్లర్ (బి) బిష్ణోయ్ 29, అభిషేక్ పొరెల్ (సి) పూరన్ (బి) శార్దూల్ 0, సమీర్ రిజ్వీ (సి) పంత్ (బి) సిద్దార్థ్ 4, అక్షర్ (సి) పూరన్ (బి) రాఠి 22, స్టబ్స్ (బి) సిద్దార్థ్ 34, అశుతోష్ శర్మ (నాటౌట్) 66, విప్రజ్ నిగమ్ (సి) సిద్దార్థ్ (బి) రాఠి 39, మిచెల్ స్టార్క్ (సి) పంత్ (బి) బిష్ణోయ్ 2, కుల్దీప్ (రనౌట్) 5, మోహిత్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 19.3 ఓవర్లలో 211/9బీ వికెట్ల

# స్పోర్ట్స్

## 309 స్ట్రైక్‌రేట్‌తో సన్‌రైజర్స్‌కి దడపుట్టించాడు




పాన్ అమ్మే వ్యాపారి కొడుకు.. ఐపీఎల్ లో అదరగొట్టాడు. ఓడిపోతున్న మ్యాచ్ లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. మిడిలార్డర్ లో బ్యాటింగ్ చేసే ఈ ప్లేయర్ ను.. ఇప్పుడు ఫినిషర్ స్థానంలో బరిలోకి దిగాడు. ఆ ఆటగాడు ఎవరు.? ఐపీఎల్ 2025 సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ ఓటమితో మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసింది. రాజస్థాన్ జట్టు ఓడిపోయినప్పటికీ, ఈ మ్యాచ్‌లో ఆ జట్టు బ్యాటర్ ఒకడు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. అది మరెవరో కాదు.. శుభమ్ దూబే. రాజస్థాన్ ఓటమిలో కూడా ఈ ఆటగాడు మెరిశాడు. దూబే కేవలం 11 బంతులలోనే సిక్సర్లతో సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తన పేలుడు బ్యాటింగ్‌తో హైదరాబాద్ జట్టుకు చుక్కలు చూపించాడు. 287 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ జట్టులోని సగం మంది ఆటగాళ్లు 15వ ఓవర్ అయ్యేసరికి పెవిలియన్ చేరారు. అయితే ఆ తర్వాత ధృవ్ జురెల్, సంజూ శాంసన్ ఇద్దరూ కూడా జట్టుకు ఇంకా 34 బంతుల్లో 126 పరుగులు చేయాల్సి ఉండగా అవుట్ అయ్యారు. ఆపై బరిలోకి దిగిన శుభమ్ దూబే బ్యాట్ ఝుళిపించాడు. జట్టు గెలవడం కష్టం అనిపించినా.. తుఫాన్ ఇన్నింగ్స్‌తో చివరి వరకు పోరాడుతూనే ఉన్నాడు. 11 బంతుల్లో 309 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 34 పరుగులు చేసి అభిమానులను అలరించాడు. ఈ తరుణంలో, అతడి బ్యాట్ నుంచి 1 ఫోర్, 4 సిక్సర్లు వచ్చాయి. రాజస్థాన్ జట్టు ఈ మ్యాచ్‌లో గెలవలేకపోయినా, స్కోరు 242కి చేరుకోవడంలో.. దూబే కీలక పాత్ర పోషించాడు. శుభమ్ దూబే సాధారణంగా మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తాడు. పెద్ద షాట్లు ఆడటంలో క్రేజ్ సంపాదించాడు. భారత దేశవాళీ %ు%20 టోర్నమెంట్ సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో కొన్ని పేలుడు ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా వైరల్‌గా మారాడు. దీని తర్వాత గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఈ విదర్భ బ్యాట్స్‌మెన్‌ను రూ. 5.80 కోట్లుకు వేలంలో కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో కూడా రాజస్థాన్ అతన్ని అట్టిపెట్టుకుని మెగా వేలంలో రూ.80 లక్షలు వెచ్చించింది. ఈసారి లోయర్ ఆర్డర్‌లో ఫినిషర్ పాత్రను అప్పగించింది. దీంతో హైదరాబాద్‌పై అతడు ఓ చిన్న సినిమా చూపించాడు. శుభమ్ దూబే ఇప్పటివరకు 30 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో అతడు 38.35 సగటుతో 652 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 152గా ఉంది.